# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక





## వరంగల్‌కు మహర్దశ..

హైదరాబాద్ తర్వాత తెలంగాణలో రెండో రాజధానిగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ప్రతిష్ఠాత్మక కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు, ముఖ్యంగా మహిళలకు భారీగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని ఆయన స్పష్టం చేశారు.


సూర్యాపేట | బుధవారం | 03-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:311 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### కేంద్ర భద్రతా బలగాల్లో ఉద్యోగాలకు
## నోటిఫికేషన్

- కంద్ర సాయుధ దళాల్లో 25,487 కానిస్టేబుల్ (జీడీ) పోస్టులకు నోటిఫికేషన్
- పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు
- డిసెంబర్ 1 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ


న్యూఢిల్లీ,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
నిరుద్యోగ యువతకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ శుభవార్త అందించింది. కేంద్ర సాయుధ పోలీసు దళాలు స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ , అస్సాం రైఫిల్స్‌లో రైఫిల్‌మెన్ (జీడీ) విభాగాల్లో ఖాళీగా ఉన్న 25,487 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి ఇది ఒక గొప్ప అవకాశం. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు పే లెవల్-3 ప్రకారం రూ.21,700 నుంచి రూ.69,100 వరకు వేతనం లభిస్తుంది.



### సోనియా, రాహుల్ గాంధీలపై కేసు పెడితే
# భయపడం

- జేబులో ఒక్క రూపాయి కూడా వేసుకోలే
- సోనియా, రాహుల్ కు అండగా నిలబడతాం
- నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి ఆర్థిక సాయం అందించాం
- దేశంలో కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసింది
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి ఆర్థిక సాయం అందించామని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేసులు పెడితే భయపడేది లేదని తేల్చిచెప్పారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందన్నారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని సూచించారు. ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. పత్రికను తిరిగి నడిపించాలంటే బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంతమంది కాంగ్రెస్ నాయకులను తీసుకున్నారని వివరించారు.



### బంగాళాఖాతంలో
# భూకంపం

- రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైన తీవ్రత
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడి
- గత నెలలో హిందూ మహాసముద్రంలోనూ భూప్రకంపనలు

డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
బంగాళాఖాతంలో ఈరోజు ఉదయం భూమి స్వల్పంగా కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ఉదయం సుమారు 7:26 గంటల సమయంలో, సముద్ర గర్భంలో 35 కిలోమీటర్ల లోతున ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు గుర్తించారు. ఈ భూప్రకంపనల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఎన్‌సీఎస్ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలిపింది.




### జీహెచ్ఎంసీ విస్తరణకు గవర్నర్
## గ్రీన్ సిగ్నల్

- జీహెచ్ఎంసీ విస్తరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం
- మొత్తం 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం

హైదరాబాద్,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధి విస్తరణకు మార్గం సుగమమైంది. జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేస్తూ ప్రభుత్వం జారీ చేయనున్న ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సోమవారం ఆమోదం తెలిపారు. జీహెచ్ఎంసీ, పురపాలక చట్టాల సవరణకు సంబంధించిన ఆర్డినెన్సులపై ఆయన ఆమోద ముద్ర వేశారు.

### పల్లెపోరులో
# హామీల హోరు..

- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల హామీల వర్షం
- ఇంటింటికి జీవిత బీమా, బాండ్ పేపర్‌పై మేనిఫెస్టో
- రామాలయం, బొడ్రాయి నిర్మాణం హామీలతో ఏకగ్రీవాలు




హైదరాబాద్,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
గ్రామ పంచాయతీ ఎన్నికల రణరంగం వాగ్దానాలతో హోరెత్తుతోంది. గెలిపిస్తే చాలు, పథకాల పంట పండిస్తామంటూ సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నారు. కొందరైతే ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే పదవికి రాజీనామా చేస్తామని బాండ్ పేపర్‌పై రాసిస్తూ ఓటర్ల విశ్వాసాన్ని చూరగొనే ప్రయత్నం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసుల వనమ్మ తనను గెలిపిస్తే ప్రతి ఇంటికీ రూ.5 లక్షల జీవిత బీమా చేయిస్తానని ప్రకటించారు.



### 'దిత్వా' తుపాన్
## అప్‌డేట్

- చెన్నై సమీపంలో తీరానికి సమాంతరంగా ప్రయాణం
- నెల్లూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

'దిత్వా' తుఫాను బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఇది బంగాళాఖాతంలో తమిళనాడు తీరానికి సమాంతరంగా నెమ్మదిగా ఉత్తర దిశగా కదులుతోంది. ఈ వాయుగుండం గంటకు సగటున 5 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని, మరో రెండు రోజుల పాటు ఉత్తర దిశగా కదిలి చెన్నైకి సమీపంలో తీరం దాటడం లేదా సముద్రంలోనే బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### బేసిక్ పేలో డీఏ విలీనంపై కేంద్రం
# కీలక ప్రకటన

- పరిశీలనలో అలాంటి ప్రతిపాదనేదీ లేదన్న కేంద్ర మంత్రి
- 50 శాతం డీఏను విలీనం చేయాలని ఉద్యోగ సంఘాల డిమాండ్
- 6వ వేతన సంఘం సిఫార్సుల తర్వాత విలీన నిబంధన తొలగింపు

న్యూఢిల్లీ,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరవు భత్యం (డీఏ) విలీనంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. డీఏను మూల వేతనంలో (బేసిక్ పే) కలిపే ప్రతిపాదన ఏదీ తమ పరిశీలనలో లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో ఓ ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. ఇటీవల 8వ వేతన సంఘం ఏర్పాటు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. పెరిగిన ధరల నుంచి ఉపశమనం కోసం సుమారు 50 శాతానికి చేరిన డీఏను తక్షణం మూల వేతనంలో విలీనం చేయాలని ఉద్యోగ సంఘాలు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నాయి.




### ఏపీలో జనవరి నుంచి రూ.25 లక్షల
## వైద్య బీమా

- ఏపీ పేదలకు శుభవార్త.. జనవరి నుంచి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్న మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ జనవరి నుండి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు.

### పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పకపోతే
# సినిమాలు ఆడనివ్వం

- కోనసీమ దిష్టి వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్‌కు తెలంగాణ మంత్రి వార్నింగ్
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్
- పవన్‌కు రాజకీయ అనుభవం లేదంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన "కోనసీమ దిష్టి" వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... పవన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను తీవ్రంగా బాధించాయి. తెలంగాణ ప్రజల దిష్టి వల్ల కాదు, గత ఆంధ్ర పాలకుల వల్లే ఇక్కడి ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగారు. ఈ విషయం తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే, సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. తెలంగాణలోని ఒక్క థియేటర్‌లో కూడా ఆయన సినిమా విడుదల కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం పవన్ సోదరుడు చిరంజీవిని ప్రస్తావిస్తూ.. "చిరంజీవి ఒక సూపర్ స్టార్, ఆయన చాలా మంచి వ్యక్తి. కానీ, పవన్ కల్యాణ్‌కు రాజకీయ అనుభవం లేనట్లుంది.



### కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో
# లోకేశ్, అనిత భేటీ

**1.61 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి**

### 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారని కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన మంత్రులు

న్యూఢిల్లీ,డిసెంబర్2,(నిజం చెప్తుతాం)
మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన రంగాలకు అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వారు సమావేశమై, రాష్ట్రంలో తుపాను సృష్టించిన నష్టంపై వివరాలు అందజేశారు.

# సింగరేణి మనుగడకై,కార్మిక సమస్యల పరిష్కారం కై ఐక్యఉద్యమానికి సిద్ధం కావాలి..





**- 8 కార్మిక సంఘాల నేతల పిలుపు**

రామగుండం డిసెంబర్ 2,( నిజం న్యూస్)సింగరేణి కొత్తగనులు ఇవ్వకుండా,ఉన్న బావులను అమ్మకాలకు పెడుతూ సింగరేణికి మనుగడ లేకుండా చేస్తున్న మోడి ప్రభుత్వ విధానాల వల్ల పెనుప్రమాదం నెలకొంద ని మరోవైపు యాజమాన్యం కార్మికుల ఉ ద్యోగాలను తొలగించేందుకు 150.మస్టర్ల పేరుతో,నిర్బంధ సర్కులర్ల పేరుతో కార్మికులను ఇబ్బంది లకు గురిచేస్తుందని బొగ్గు గనుల అమ్మకాలకు వ్యతి రేకంగా,సింగరేణి పరిరక్షణ,నూతన గనులు,కార్మిక సమస్యల పరిష్కారాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సింగరేణిని పరిరక్షణకై ఉద్యోగా లు, నిర్బంధ సర్కులర్ రద్దుకు ఉద్యమానికి సిద్ధం కావాలని సింగరేణి కార్మికుల కు వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా.. నాయకులు మాట్లాడుతూ...సింగరేణి యాజమాన్యం నిర్బంధపు సర్కిలర్లు ప్రయోగిస్తుందని ఎ పద్ధతిలో నైనా..పెద్ద సంఖ్యలో కార్మికులను ఇంటికి పంపించాలని చూస్తుందని వేధింపులు,నిర్బంధ చర్యలను ప్రయోగిస్తుందని విమర్శించారు.బిఐఎఫ్ ఆర్ లోకి వెళ్లిన సింగరేణి సంస్థను కార్మికులు రేయంబగళ్ళు శ్రమించి రక్తతర్పణతో ప్రాణాలర్పించి గత 28 సంవత్సరాలుగా, లాభాల బాటలో నడిపిస్తున్నారని తెలిపారు.సింగరేణిలో కొత్త బావులకుఅనుమతించకుండా ఉన్న బావులను వేలం పాటల ద్వారా,ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు.సింగరేణి సంస్థ ను కాపాడుకునేందుకు కార్మికులు,కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు.సింగరేణి మనుగడను కాపాడు కోకుంటే బొగ్గుబావులఅమ్మకం తో సింగరేణి సంస్థకు మరణ శాసనం రాసినట్లు అవుతుంద ని వారు స్పష్టం చేశారు.25.11.25న సింగరేణి పరిరక్షణ ఉద్యమ రూపకల్పన.కార్మిక సంఘాల ఐక్య సమావేశంలో..బొగ్గుగనుల అమ్మకానికి వ్యతిరేకంగా నూతనబావుల సాధనకోసం కార్మికులను ఇంటికి పంపించే నిర్బంధ పద్ధతులకు వ్యతిరేకంగా,కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ చేసేందుకు,డిమాండ్స్ రూపొందించి కార్యచరణ ప్రకటించేందుకు ఈనెల 25న గోదావరిఖనిలో మరో సారి సమావేశాన్ని జరుపుకోవాలని నిర్ణయం చేయడం జరిగింది.గుర్తింపు సంఘం ఏఐటీయూ సీ,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీ యూసీలను ఐక్య ఉ ద్యమంలో.. భాగస్వాములను చేసేందుకు మరోసారి ప్రయత్నంచేయాలని కార్మిక సంఘాల నిర్ణయం చేయడం జరిగింది.ఈ సమావేశంలో కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు ఐ కృష్ణ,రాజమౌళి,నీరటి రాజయ్య,జీ రాములు, నిమ్మకాయల ఏడుకొండలు,ఈ నరేష్,దామోదర్ రెడ్డి, వెంకటస్వామి,కొండి శ్రీనివాస్,కుమారస్వామి,రత్న కుమార్,ఐ రాజేశం,డి లక్ష్మణ్, ఏ సంజీవ్,ఎం ఏ బేగ్,రాయపోచం,బి రాంచందర్. తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో.. నిరసన కార్యక్రమం





**- హిందూ స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి...**

రామగుండం డిసెంబర్ 2, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్, (బిజెపి)జనగామ మండల పరిధిలోని,బిజెపి మండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య ఆధ్వర్యంలో.. (గోదావరిఖని-గంగానగర్)హిందూస్మశాన వాటికలో,ఎలాంటి సౌకర్యాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.దానిలో భాగంగా..(బిజెపి) ఆధ్వర్యంలో,నిరసన కార్యక్రమం,తెలుపడం జరిగింది అలాగే మున్సిపల్ అధికారులు, హిందూస్మశాన వాటిక పట్ల,నిర్లక్ష్యం చేస్తున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిరసన చేస్తూ, (బిజెపి)పక్షాన డిమాండ్ చేయడం జరిగింది.

# ఉత్తమ సేవా/ప్రతిభ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ రద్దు..

**- జిల్లా ఇంచార్జి మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్**

రామగుండం డిసెంబర్ 2, (నిజం న్యూస్)ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా (ఇంచార్జ్) మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, పెలిసిటీషన్ 2025-క్రిస్మస్ వేడుకల కోసం ప్రెస్ నోట్ జారీ చేయడం తక్షణమే నిలిపివేయబడుతుందని, అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత తదుపరి సూచనలు జారీ చేయబడతాయి అని మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్,హైదరాబాద్ తెలియచేసినందున ఈ రోజు అనగా తేది:02.12.2025 న ప్రచురితమైన ఫెలిసిటేషన్ 2025 - క్రిస్మస్ వేడుకల అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ(ఇంచార్జ్ ) అధికారి పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నేటి యువత మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**- మానుకోట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య పిలుపు**




మహబూబాబాద్,02,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)దేశంలో అధికారంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని నేటి యువతకు సూర్ణపు సోమయ్య పిలుపునిచ్చారు, ఈరోజు 29వ వార్డులోని గుమ్ముడురులో సిపిఎం -2 శాఖ సమావేశం సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు దైవ సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని మత ఘర్షణకు గురిచేస్తూ పేద ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందన్నారు, దేశంలో అధికారంలోకి వస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎవరికి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుంది అన్నారు, భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుపరంజిస్తూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారన్నారు, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారనీ, దేశంలో ఆపరేషన్ కాగార్ పేరుతో అనేకమంది కమ్యూనిస్టులను ఎన్కౌంటర్ చేస్తున్నారన్నారు, సుప్రీంకోర్టు జస్టిస్ పై జరిగిన దాడులు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు, రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేయాలని లేనియెడల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, రానున్న రోజుల్లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పేదల పక్షాన నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, ఇంకా లిఈ కార్యక్రమంలో శాఖ నిర్మాణ బాధ్యులు చీపిరి యాకయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి మట్టే నరేష్, సిపిఎం పార్టీ సభ్యులు, పడిశాల కుమారు,మట్టే శేఖర్, సిపిఎం సీనియర్ సభ్యులు శాగంటి ముత్తయ్య, శాగంటి జమున, మట్టే రేణుక, చింతల వసంత, జినక సుమలత, ఏల్పుల కోటమ్మ, ఏర్పుల రమ, ఏర్పుల మధు, రొయ్యల సంపత్, మంద శివ, జిలక చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 43 లక్షల మంది ఔట్!

పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా భారీ సంఖ్యలో పేర్లను తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిద్ధమైంది. బూత్-స్థాయి అధికారులు (బీఎల్ఓ) సేకరించిన ఫారాల డిజిటైజేషన్ సరళిని బట్టి, సుమారు 43.30 లక్షల పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి మినహాయించనున్నట్లు ఈసీఐ అంచనా వేసింది. ఈ ముసాయిదా జాబితాను ఈ నెల 16న ప్రచురించనున్నారు.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయ వర్గాల ప్రకారం సోమవారం సాయంత్రం వరకు జరిగిన డిజిటైజేషన్ ఆధారంగా ఈ అంచనా వేశారు. ప్రక్రియ పూర్తయ్యే నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 27 నాటికి బెంగాల్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7,66,37,529గా ఉంది.

# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ**
**- జాబ్ మేళాలో పాల్గొననున్న 15 కంపెనీలు**
**- మెగా జాబ్ మేళా నిర్వహణ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**






రామగుండం డిసెంబర్ 2,( నిజం న్యూస్)నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో..డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో.. మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారుజాబ్ మేళా కార్యక్రమానికి ఐటి,ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని,డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళా కు హాజరు కావాలని అన్నారు.కంపెనీ ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ ఉ ద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి,35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి,4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో.. పేర్కొన్నారు.

# విధుల్లో భాగంగా చిన్నారిని లాలించిన ఎస్సై సురేష్

వేలేరు డిసెంబర్ 2(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో భాగంగా వేలేరు ఎస్సై సురేశ్ మానవత్వం చాటారు. వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో నామినేషన్ వేసే ప్రక్రియ సరళిని పర్యవేక్షిస్తుండగా ఓ మహిళ తన పాపను తీసుకుని నామినేషన్ వేయడానికి వచ్చింది. చిన్న పాప తో ఇబ్బంది పడుతుండగా గమనించిన ఎస్సై సురేశ్ చిన్న పాపను తీసుకుని కాసేపు ఆడించారు. ఎప్పుడు కఠినంగా వ్యవహరించే పోలీసులు ప్రేమ చూపడంతో అక్కడున్న వారంతా హర్షం వ్యక్తం చేశారు.



# పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీలో చేరిక.

జడ్చర్ల డిసెంబర్ 2 (నిజం చెపుతాం)ఉమ్మడి పాలమూరు జిల్లా పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం ప్రధాన కార్యదర్శి, జడ్చర్ల పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ మంగళవారం నాడు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితునై నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినట్లు పాలెం సుదర్శన్ గౌడ్ తెలిపారు.



# అడ్డ లేక అవస్థలు పడుతున్న కూలీలు

జడ్చర్ల డిసెంబర్ 2, (నిజం చెపుతాం) కూలీల అడ్డగా మారిన నేతాజీ చౌరస్తా ప్రాంతంలో అడ్డ కూలీలతో నిండిపోతుంది. అడ్డ కూలీలకు సరైన స్థలంలో లేక వాళ్ళు ఇక్కడ నిలబడటం జరుగుతుంది. కానీ గతంలో గంజి ప్రాంతంలో వాళ్ళు అక్కడ రోడ్డు మీద నిల్చోవడం ఒక మహిళ చనిపోవడం జరిగింది. ఇక్కడ వీళ్ళు నిల్చోవడం వలన ఎక్కడ నాగర్కర్నూల్, వనపర్తి జిల్లా కు వెళ్ళే బస్సులకు, వాహనాలకు చాలా ఇబ్బంది కారంగా మారింది. అలాగే స్కూల్ బస్సులకు కూడా, ఉదయం పూట ఆఫీస్ వెళ్ళే వాళ్ళకు, అక్కడ ఉన్న వ్యాపారస్థులకు ఇలా ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. దయచేసి నాయకులు అధికారులు స్పందించి ఈ సమస్య ను పరిష్కరించి అడ్డ కూలీలకు ఒక అడ్డ చూపించినట్లయితే



అందరికి మంచి జరుగుతుంది.. జనసేన పార్టీ నాయకుడు అమరవాది ప్రభు తెలియజేశారు

# రామగుండంకు విద్యుత్ ప్లాంట్ రావడం పై ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కృషి అభినందనీయం..

**- టిఆర్ఎస్ డి పార్టీ నేతలు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు,ఈదునూరి నర్సింగ్**



రామగుండం డిసెంబర్ 2,( నిజం న్యూస్)రామగుండం ప్రాంతానికి 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని,ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞాపన మేరకు ఇటివలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపడం పట్ల,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రివర్యులు శ్రీధర్ బాబు,రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే కు,తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు,పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ హృదయపూర్వకంగా.. అభినందనలు తెలియజేశారు. రామగుండం ప్రాంతానికి విద్యుత్ ప్లాంట్ రావడంవల్ల,ఈ ప్రాంతంలోని, నిరుద్యోగులకు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.విద్యుత్ ప్లాంట్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశంలో భాగంగా ఎలాంటి లాభపేక్ష,అవినీతికి తావు లేకుండా..యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను సక్రమంగా కల్పించేలా,ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు.అలాగే ఈ రామగుండం నియోజకవర్గంలో..కొత్త కొత్త ఇండస్ట్రీలు ఉన్న ఏర్పాటు చేసి,నిరుద్యోగ సమస్యను రూపు మాపలని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతితో.. పాటు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడుగు బలహీన వర్గాలకు అందించే సబ్సిడీ రుణాలను త్వరగా వచ్చే విధంగా,కృషిచేసి జాబ్ క్యాలెండర్ ను అమలు చేయాలని,అలాగే ఇటీవలే రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు 50 వేల రూపాయల నుండి,5 లక్షల లోపు రుణాలను సకాలంలో.. అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని తెలిపారు.

# పచ్చని పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనం అందించే ఆస్తి

**- ఎంఈఓ కొర్ర సారయ్య**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 2(నిజం న్యూస్)నర్సంపేటలోని బాలుర పాఠశాలలో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య గారు విచ్చేసి మాట్లాడారు. పర్యావరణం మన ఆస్తి అని, దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన విద్యార్థులకు సూచించారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ వాయు కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం, నీటి వృథా వంటి పర్యావరణ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటే అలవాటు పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం సీడ్ బాల్స్ పంపిణీ చేసి వాటిని సమీప ప్రాంతాల్లో నాటి సంరక్షించాలని సూచించారు. చదువుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత డైరెక్టర్ సంతోష్, ఉపాధ్యాయులు ఉ మామహేశ్వర్, ఎల్. రమేష్, డి. రమేష్, ఎం. రమేష్, పి. రవికుమార్, ఎస్. గోపాల్ రావు, జి. బుచ్చిరాములు, ఆబిదా తబస్సుం, బిక్షపతి, శైలజ, సీతారామ చారి, రాములు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కరపత్రాల విడుదల

**- విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాంతారావు**
**- పూలే అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు**




భద్రాచలం డిసెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతదేశ ముద్దుబిడ్డ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కరపత్రాన్ని విడుదల చేసిన భద్రాచలం ప్రముఖ విద్యాసంస్థల అధినేత, డాక్టర్ కాంతారావు, చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామల సత్యం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్రాజ్, తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, పాల్గొని తన సేవలను గుర్తించి డాక్టర్ కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ గార్ల ఆశయాల సాధన కోసం నిరంతరం కూలీ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ నమస్ సమాజం రాజ్యాధికారం బహుజనులు అంతిమ లక్ష్యమని వారు తెలియజేసినారు.

# అవకాశం ఇవ్వండి. జంగాల కాలనీని అభివృద్ధి చేసి చూపిస్తా

**- ఓట్లు వేపించుకుంటున్నారు, అభివృద్ధి మరుస్తున్నారు.**
**- మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా.**



భద్రాచలం డిసెంబర్ 2 ( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే భద్రాచలం పట్టణంలోని జంగాల కాలనీ రూపురేఖలు మార్చి మోడల్ కాలనీగా మార్చే విధంగా కృషి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. అనేక సంవత్సరాలుగా చిన్న చిన్న గుడిసెలలో నివసిస్తున్న జంగాల ప్రజల పట్ల నాయకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఆ కాలనీ అభివృద్ధి సాధ్యం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చి అనేక హామీలు ఇచ్చిన గత పాలకులు గెలిసిన తర్వాత ఒక్కరు కూడా వారిని పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వారికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందక చిన్నచిన్న డేరాలు వేసుకొని మగ్గిపోతున్నారని అటువంటి వారిని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప వారికి ఎటువంటి మేలు చేయకపోవడం సరైనది కాదన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఆ కాలనీ ప్రజలకు పక్కా ఇండ్లు, డ్రైనేజీలు, రోడ్లు ఇతర సదుపాయాల ఏర్పాటుచేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు, అద్భుతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# నూతనంగా భాధ్యతలు తీసుకున్నఎంపీడీఓ.తహసీల్దార్ మర్యాదపూర్వకంగా కలసిన యటపాక వైస్సార్సీపీ నాయకులు..



భద్రాచలం డిసెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:యటపాక నూతన ఎంపీడీఓ గా భాద్యతలు స్వీకరించిన విజయ్ దత్, ని.ఇటీవల కాలంలో వచ్చి విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల వైస్సార్సీపీ నాయకులు.మండలం లో పలు సమస్యలను ఈ సందర్భంగా తహసీల్దార్ మరియు ఎంపీడీఓ,కి వైస్సార్సీపీ నాయకులు వివరించటంజరిగింది.మండలం లో ఉన్న ప్రజాసమస్యల పట్ల అంకితభావంతో పని చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉ ంటాము అని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.కార్యక్రమం లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు(బుజ్జి).మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి.గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్.పిచుకలపాడు సర్పంచ్ బాధావత్ రాంబాబు.వైస్సార్సీపీ మండల నాయకులు దాసరి నరేష్.ముత్తిబోయిన రాము.గుండి రాము.కురినాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..




శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.మానవ సేవయే మాధవ సేవ" అనే మహెూన్నత స్ఫూర్తితో ఈ కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అనాథ పిల్లలకు భోజన వితరణ అందించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా వినయ్ పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఇంతకుముందు కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, పేదలకు ఉచిత అన్నదాన సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు. మానవతా విలువలను విస్తరించడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని,అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మందికి ఉచిత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత డిక్షనరీల పంపిణీ.

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి వారి ఆధ్వర్యంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి బాబురావు సహకారంతో విద్యార్థులకు ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని డిక్షనరీలు పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కింగ్స్ ప్రెసిడెంట్ రాగం నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. విద్య అనేది సామాజిక స్థిరత్వాన్ని ప్రోత్సహించే ఒక శక్తివంతమైన మార్గమని ఉన్నత విద్యతో దేశాభివృద్ధికి తోడ్పడవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, వారి భవిష్యత్తుకు తోడ్పడటానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అందులో భాగంగా ఉపాధ్యాయుల కోరిక మేరకు తక్షణమే రూ. 1లక్ష రూపాయలతో సీసీ కెమెరాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి ఇంకా ఏవైనా పనులు కానీ సమస్యలు కానీ ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు, విజయలక్ష్మి, ప్రవీణ్, డి లక్ష్మి నారాయణ గౌడ్, అశోక్ గౌడ్, జనార్దన్ రెడ్డి, సుధీర్, నర్సింలు, కరుణాకర్, రీజియన్ చైర్మెన్ రమణ, రంగారెడ్డి పి ఆర్ టీ యూ అధ్యక్షులు మహేందర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, ఉ దయకుమారి, కర్ణ, లక్ష్మి, వీరేశం మరియు ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# కడ్తాల్ అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థి విజయం కీలకం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**- కాంగ్రెస్ అభ్యర్థిగా రాయికంటి బిక్షపతి నామినేషన్ దాఖలు**



డిసెంబర్ 2 నిజం చెపుతాం( కడ్తాల్) : పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగనామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం పట్టణంలో ఉత్సవంలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అభ్యర్థిని ఆశీర్వదించి నామినేషన్ నామినేషన్ కు సహకరించారు. అనంతరం మాట్లాడుతూ కడ్తాల్ అభివృద్ధి కోసం ఐక్యమైత్యంతో పని చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. గ్రామంలో నీటిపారుదల, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను ప్రజలతో కలిసి పరిష్కరించే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కడ్తాల్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం అత్యవసరం అన్నారు. సర్పంచ్ అభ్యర్థి రాయకంటి బిక్షపతితో పాటు 14 వార్డులకు కూడా నామినేషన్ వెయ్యడం జరిగింది. సర్పంచ్ అభ్యర్థి రాయికంటి బిక్షపతి గారు మాట్లాడుతూ కడ్తాల్ ప్రజల ఆశలు, అవసరాలు నెరవేర్చడానికి నేను ఎప్పుడూ ముందుంటాను. నన్ను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధిని ప్రజలు చూస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వార్డుల జనరల్ అభ్యర్థులు, మహిళల అభ్యర్థులు మరియు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, సేవాదల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వేణు పంతులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, చెందోజి, సత్యం యాదవ్, జహంగీర్ అలీ, మాలే మల్లేష్, జహంగీర్ బాబా, రామచంద్రనాయక్, బుచ్చయ్య, కృష్ణ, మల్లయ్య, శ్రీను, రమేష్, మూడ రవి, దేవేందర్ గౌడ్, బోస్ రవి, నరేష్ నాయక్, బాను కిరణ్, ఇమ్రాన్ బాబా, కాల వెంకటేష్, మంకీ మహేష్, రాజేందర్ గౌడ్, మోగిల మహేష్, శ్రీకాంత్, మహేష్, నరేష్, సోమరాజు సందీప్, వినీల్ నాయక్, శ్రీను, శ్రీశైలం, లక్ష్మణ్, మల్లేష్, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కావడి యెల్లయ్యకి సన్మానం - సేవ, మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు



సోమాజిగూడ, డిసెంబర్ 2(నిజం చెప్తాం): ప్రఖ్యాత వైద్య నిపుణుడు, మానవతావాది, ప్రముఖ సాహితీవేత్త అయిన డాక్టర్ కావడి యెల్లయ్య, సమాజానికి చేసిన అసామాన్య సేవలకు గుర్తింపుగా మలేషియాలోని ఇంటర్నేషనల్ అవార్డ్స్ సమ్మిట్ 2025లో ప్రదానం చేసిన గ్లోబల్ హెల్త్‌కేర్ అవార్డును అందుకున్న సందర్భంగా సన్మానించబడుతున్నారు. 85 ఏళ్ల వయస్సులో కూడా, డాక్టర్ యెల్లయ్య తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తూ, పేదలకు పూర్తిగా ఉచిత చికిత్స అందిస్తూ మానవతా వైద్యానికి అంకితభావాన్ని కొనసాగిస్తున్నారు. 1941లో మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన ఆయన, 1967లో గాంధీ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1998 వరకు ప్రభుత్వ వైద్య సేవల్లో పనిచేసి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా విరమణ చేశారు. వైద్య సేవలతో పాటు, డాక్టర్ యెల్లయ్య ప్రకృతి, ఆధ్యాత్మికత, సామాజిక సమతాపై ఆధారిత రచనలు చేసిన ప్రతిభావంతుడైన సాహితీవేత్త. ఆయన రచనల్లో "సేవియర్ అండ్ సాల్వేషన్", "రజనీకాంత్", "జవారాలు" ముఖ్యమైనవిగా నిలిచాయి. ఆయన ఆంగ్ల కవితలు ద అదర్ సైడ్ ఆఫ్ ది మిరర్ (1991) మరియు ప్రముఖ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఆయనకు లభించిన ముఖ్య పురస్కారాల్లో డాక్టర్ అంబేద్కర్ సాహిత్య శ్రీ అవార్డు, మదర్ టెరిసా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, గుర్రం జాషువా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, నంది అవార్డుతో పాటు అనేక జాతీయ సత్కారాలు ఉన్నాయి. డాక్టర్ యెల్లయ్య జీవిత ప్రయాణం కరుణ, సంస్కృతి పరిరక్షణ, సమాజ అప్లిఫ్ట్మెంట్ కు అంకితమై ఉన్న ఒక ప్రేరణాత్మక గాథ. ఈ సన్మానం ఆయన విశిష్ట సేవా వారసత్వానికి ప్రతిష్టాత్మక గుర్తింపుగానిలుస్తోంది.

# భద్రాచలం సమగ్ర అభివృద్ధి కూటమి అభ్యర్థులతోనే సాధ్యం

**- జిడిపి కన్వీనర్ గుండు శరత్**



భద్రాచలం, డిసెంబర్ 2(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామపంచాయతీ సర్వతో ముఖ అభివృద్ధి చెందాలన్నా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పరిసరాలు అభివృద్ధి చెందాలన్న కేవలం బి ఆర్ ఎస్, సిపిఎం,జిడిపి అభ్యర్థుల గెలుపు ద్వారా మాత్రమే సాధ్యమని జిడిపి కన్వీనర్ గుండు శరత్ అన్నారు.మంగళవారం నాడు భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీ,జగదీష్ కాలనీ ముత్యాలమ్మ గుడి కాలనీలో కూటమి జిడిపి17వ వార్డు అభ్యర్థి కణితి రాధ విజయ%శీ% కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిడిపి కన్వీనర్ గుండు శరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు గ్రామపంచాయతీ సర్పంచ్ గా మానే రామకృష్ణ ను,17 వార్డ్ అభ్యర్థిగా కణితి రాదను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జిడిపి నాయకులు కొరస చిన్న బాబు ,మిడియం నాగమణి, అన్ను,బాల కుమార్, రవి,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ లోనే మోసం చేసేవారు నిజాయితీగా ప్రజా సేవ చేస్తారా...?

**- సిపిఎం బిఆర్ఎస్ జి డి పి కూటమి ఉమ్మడి సమావేశం....**

భద్రాచలం డిసెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎన్నికలలో పోటీ చేసేందుకు సమర్పించే నామినేషన్ ప్రక్రియలోనే తప్పుడు సమాచారం ఇస్తూ మోసపూరితంగా పోటీలో నిలవాలని చూసే అభ్యర్థులు నిజాయితీగా ప్రజా సేవ చేస్తారంటే నమ్మేందుకు భద్రాచలం పట్టణ ప్రజలు అంత అమాయకులు కారని నిజాయితీగా నిలబడే అభ్యర్థులని గెలిపించి చూపిస్తారని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అన్నమయ్య హెూటల్ వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి టిఆర్ఎస్ కన్వీనర్ సునీల్ అధ్యక్షతన జరిగిన సిపిఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి ఉమ్మడి సమావేశంలో బండారు రవికుమార్ మాట్లాడారు. ప్రజా పోరాటాల కేంద్రమైన భద్రాచలంలో ఎన్నికల కోసం మతోన్మాద శక్తులతో జతకట్టే రాజకీయ పార్టీలు వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పునరా ఆలోచన చేసుకోవాలని బండారు రవికుమార్ కోరారు. పదవుల కోసం అపవిత్ర పొత్తులు పెట్టుకొని ప్రజలను మోసం చేయాలని చూస్తే ఈ ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజా పోరాటాలకు సంస్కృతి సంప్రదాయాలకు కేంద్రమైన భద్రాచలంలో మతోన్మాద శక్తులకు చోటు లేదని బండారు రవికుమార్ అన్నారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల కాలంలో ఖనిజ సంపదను దోచుకోవడం తప్ప ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమీ లేదని రవికుమార్ ఆరోపించారు. ప్రశ్నించే వారిని పంచాయతీ పాలకవర్గంలోకి పంపిస్తే భద్రాచల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన అన్నారు.నిస్వార్థ ప్రజా సేవకులను అభ్యర్థులుగా నిలబెట్టాం.అవినీతి కాంగ్రెస్ పాలన నుండి భద్రాచలానికి విముక్తి కలిగించేందుకే బీఆర్ఎస్ సిపిఎం జిడిపి పార్టీలు కూటమిగా ఏర్పడి గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్నాయని జిడిపి పార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు అన్నారు. గడిచిన రెండేళ్లలో భద్రాచలం పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. సామాన్యులు ఇల్లు నిర్మించుకుందామంటే కనీసం ఇసుక కూడా దొరకకుండా చేస్తున్నారని శరత్ బాబు ఆరోపించారు. కూటమి బలపరిచిన అభ్యర్థులతోనే భద్రాచల సమగ్ర అభివృద్ధి సాధ్యమని శరత్ బాబు స్పష్టం చేశారు. ఏ ఒక్క అవినీతి మరకలేని నిజాయితీ గల అభ్యర్థులని ప్రజల ముందు నిలబెట్టామని వారిని ఆశీర్వదించి గెలిపించాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజలపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ బిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్ తుమ్మలపల్లి ధనేశ్వరరావు రేపాక పూర్ణచంద్రరావు ఉడత రమేష్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు సంతోష్ కుమార్,డి సీత లక్ష్మి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం పర్యటన డాక్టర్ మన్మోహన్ సింగ్ భూ విజ్ఞాన శాస్త్ర విశ్వ విద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2 : (నిజం చెప్పుతాం న్యూస్) కొత్తగూడెం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారు మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు కొత్తగూడెం హెలిప్యాడికి సాయంత్రం 4:52 నిమిషములకు చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు, వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు ఖమ్మం జిల్లా ఎంపీ రామ్ సహాయం రఘురామారెడ్డి గారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు, అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పోదేం వీరయ్య, ఎమ్మెల్యేలు కొత్తగూడెం కునంనేని సాంబశివరావు, పినపాక పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు కోరం కనకయ్య, సత్తుపల్లి మట్టారాగమయి, భద్రాచలం తెల్లం వెంకట్రావు, వైరా రామ్ దాస్ నాయక్, అశ్వరావుపేట జారే ఆదినారాయణ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అధికారులు హెలిప్యాడ్ దగ్గర ఘనంగా స్వాగతం పలికారు.

## చైనా మాంజా అమ్మితే వాడితే కఠిన చర్యలు తప్పవు




డిసెంబర్ 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) చైనా మాంజా విక్రాలపై జిల్లాలో ప్రత్యేక తనిఖీలు చైనా మాంజా అమ్మే వారిపై కఠిన చర్యలు తప్పవని సూచనలు జారీచేసిన జిల్లా పోలీస్ అధికారులు చైనా మాంజా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి రాజీ ఉండదు అని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ జిల్లాలో చైనా మాంజా విషయాన్ని నిరోధించేందుకు జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు పతంగులు ఎగురవేసే సీజన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజా వినియోగం రవాణా నిల్వను పూర్తిగా అరికట్టేడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు ఈ సందర్భంగా పోలీసులు నిర్మల్ పట్టణంలోని కిరాణా దుకాణాలు చిన్నపాటి వ్యాపార కేంద్రాలను సందర్శించి అక్కడ చైనా మాంజ నిలువలే లేదా క్రయ విక్రయాలు జరగబోతుందా అని పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించారు దుకాణదారులకు చైనా మాంజా క్రయ విక్రయాలు చట్టపరంగా నిషేధించబడిందని దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా తెలియజేశారు పర్యావరణానికి హానికరంగా ఉండే ఈ మాంజా ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసే ఘటనలు అనేక ప్రాంతాల్లో నమోదవుతున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లా పోలీస్ తమ పరిధిలో ఈ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు సంకల్పం బద్ధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది పోలీసులు ప్రజలకు కూడా అప్రమత్తం చేస్తూ చైనా మాంజా అమ్మకం కొనుగోలు ఉపయోగం వంటి వాటిని ఎక్కడ గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు పతంగులు ఎగరవేసేటప్పుడు సురక్షిత మాంజాని ఉపయోగించాలి చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీస్ అధికారులు సూచించారు ఈ ప్రత్యేక డ్రైవ్ లో పట్టణ ఎస్సై సంజీవ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## డి.ఇడ్. పరీక్షకు 9మంది గైరాజర్


డిసెంబర్ 2( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు జరుగుచున్న డి ఇడ్ మొదటి సంవత్సరం పరీక్షల్లో భాగంగా మంగళవారం 89 మంది విద్యార్థులకు గాను 80మంది విద్యార్థులు హాజరుకాగా 9మంది గైరాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించారు. పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ను సైతం ఏర్పాటు చేశారు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు



## హిల్ట్ పాలసీపై మంత్రి శ్రీధర్ బాబు డిసెంబరు 01 -2025న మాట్లాడిన

**- అంశాలకు బి.జె.ఎల్.పి నేత మహేశ్వర్ రెడ్డి స్పందన - 2025 డిసెంబరు 02న విడుదల చేసిన**

డిసెంబర్ 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)హైదరాబాదులోని 22 పారిశ్రామిక వాడల్లో ఉన్న 9292 ఎకరాల భూమని మల్టీ యూజ్ జోన్లుగా కన్వర్షనుకు అనుమతిస్తూ ప్రభుత్వం తెచ్చిన హిల్ట్ పాలసీ లోపభూయిష్టంగా, రూ.లక్షా 29 వేల కోట్ల మేర ల్యాండ్ లూటీ స్కామ్ కు తావిచ్చేలా ఉందని బి.జె.ఎల్.పి నేతగా నేను గత కొద్దిరోజులుగా ఆరోపిస్తున్నాను. హిల్ట్ పాలసీలో ఉన్న లోపాలను నిరూపిస్తానని, లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానంటూ మంత్రులకు సవాల్ కూడా విసిరాను.భారీ స్థాయిలో అవినీతికి ఆస్కారమిచ్చేలా ఉన్న హిల్ట్ పాలసీని అమలుకాకుండా జోక్యం చేసుకోవాలంటూ బిజెపి ప్రతినిధి బృందం నిన్న గవర్నర్ కు కలిసి వినతి పత్రం ఇవ్వడంతో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. పారిశ్రామిక వాడల్లోని లీజు భూములకు కాకుండా సేల్ డీడ్ ఉన్న సొంత భూములకే మల్టీ యూజ్ జోన్ వర్తిస్తుందని,ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేస్తుందని మంత్రి ప్రకటించారు. కాలుష్యాన్ని నివారించేందుకే ఈ హిల్ట్ పాలసీ అంటూ మంత్రి మరోసారి సెలవిచ్చారు మంత్రి శ్రీధర్ బాబు హిల్ట్ పాలసీపై మేం లేవనెత్తిన చాలా అంశాలకు సమాధానాలు చెప్పకుండా దాటవేయడం ముమ్మాటికీ బాధ్యతారాహిత్యమే. ప్రతిపక్షాలు,పర్యావరణ వేత్తలు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయకుండా అధికారం ఉంది కదా అని, ప్రభుత్వం ఇష్టానుసారంగా పరిశ్రమల భూములను అడ్డికి పావుశేరు మాదిరిగా అగ్గువకే కన్వర్షన్ చేయడం ముమ్మాటికీ ల్యాండ్ లూటీకి పాలసీనే.అంటే ఎకరం సగటున రూ.68 కోట్ల విలువ చేసే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఎకరం రూ.54 లక్షలకు ఇండస్ట్రియలిస్టులకు కట్టబెట్టాలనుకోవడంలో ఉన్న మతలబు రూ.లక్షల కోట్ల అవినీతి కాదా.ప్రభుత్వానికి ఆదాయ వనరులను పంచుకోవాలనే లక్ష్యంతో ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సిఫారసులతోనే హిల్ట్ పాలసీ వచ్చిందని మంత్రులు చెప్పారు. ఏడాదిన్నర పాటు మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేసి హిల్ట్ పాలసీని రూపొందించిన అంశాన్ని జీవో-27లో ఎందుకు పొందుపరచలేదు. 45 రోజుల్లో ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ ప్రక్రియ ముగియాలని టార్గెట్ పెట్టుకోవడం వెనకున్న ఉద్దేశమేంటి. హిల్ట్ పాలసీపై సమగ్ర చర్చ కోసం అసెంబ్లీని సమావేశ పరచాలన్న ప్రతిపక్షాల డిమాండును ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదు.ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులైన కొందరు %ౌ% పారిశ్రామిక వాడల్లో భూములన్న ఇండస్ట్రియలిస్టులతో ముందుగానే వారి భూముల్లో నిర్మాణాల కోసం అగ్రిమెంట్లు కుదుర్చు కున్నారని, ఆ తర్వాతే (%ఎ×యి% హెచ్ ఐఎల్ టి )పాలసీని క్యాబినెటు ఆమోదించిందని, ఈ వ్యవహారం వెనక క్విడ్ ప్రో కో, ఇన్ సైడర్ ట్రేడింగ్ వంటి స్కాములున్నాయనే ఆరోపణలున్నాయి. అందుకే ఈ పాలసీపై లోతైన చర్చ కోసం తక్షణమే అసెంబ్లీని సమావేశ పరచడంపై శాసనసభా వ్యవహారాల మంత్రి అయిన శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలి.



## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి

నేరడిగొండ /ఆదిలాబాద్ డిసెంబర్ 02(నిజం న్యూస్, రిపోర్టర్ ):ప్రజా పాలన వారోత్సవాల్ భాగంగా అదిలాబాద్ మున్సిపాలిటీలో పాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనాల కోసం విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాటును అధికారులు ముమ్మరం చేశారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇవ్వాలా క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించారు. అధికారులతో కలిసి ఇందిరా ప్రియదర్శి స్టేడియాన్ని పరిశీలించారు. సిబ్బందికి ముఖ్యమంత్రి పర్యటన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, నాయకులు వేణుగోపాల చారి, గోక గణేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత!!

జన్నారం,డిసెంబర్ 02,(నిజం చెపుతాం న్యూస్)సోమవారం రోజు రాత్రి ఎఫ్ డి ఓ జన్నారం గారికి అందిన సమాచారం మేరకు ఇందన్ పల్లి సెక్షన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా ఒక ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎఫ్ ఆర్ ఓ ఇందన్ పల్లి గారు తెలిపారు.ఇందులో రవి ఎఫ్ ఎస్ ఓ,ఇందన్ పల్లి,తన్వీర్ ఎఫ్ బి ఓ నర్సింగపూర్,బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.అటవీ ప్రాంతంలో,ఎకో సెన్సిటివ్ జోన్ లో ఇసుక రవాణా చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు,అదేవిధంగా కలప అక్రమ రవాణా చేసేవారి పైన,వన్యప్రాణుల ను వేటాడే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి.

**- ఎస్సై రవీందర్ నాయక్.**



నేరేడుచర్ల, డిసెంబర్ 2/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండల ప్రజలకు ఎన్నికల సమయంలో గ్రామాల్లో వాట్సాప్, ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గాన్ని మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా, ద్వేషపూరితంగా, వర్గ వైషమ్యాలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే ఒ వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.అలాగే, వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే, ఆ గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.ఎన్నికల సమయంలో శాంతి%-%భద్రతలు కాపాడేందుకు నేరేడుచర్ల మండల ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని .ఎస్. ఐ. రవీందర్ నాయక్ నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ వారు కోరతున్నారు

## నేడు గ్రామపంచాయతీ ఎలక్షన్ నామినేషన్లు స్వీకరణ




**- క్లస్టర్ల వారిగా గ్రామపంచాయతీలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి.**
**- మండల పరిషత్ అధికారి సోమ సుందర్ రెడ్డి.**

నేరేడుచర్ల, డిసెంబర్ 2/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం గ్రామపంచాయతీ ఎలక్షన్లో డిసెంబర్ మూడో తారీకు నుంచి ఆరో తారీకు వరకు నామినేషన్లుస్వీకరణకోసం మండలంలోని గ్రామపంచాయతీ బిల్డింగ్ లో నామినేషన్ ఎన్నికల క్లస్టర్లు ఆరు భాగాలుగా విభజించారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమసుందర్ రెడ్డి 1, దిర్శించర్ల గ్రామపంచాయతీ బిల్డింగ్ లో నామినేషన్లువేసేగ్రామపంచాయతీలు,దిర్శించర్ల,కందులవారిగూడెం,రోల్లవారిగూడెం,2, చిల్లేపల్లి గ్రామపంచాయతీ బిల్డింగ్ లో, చిల్లేపల్లి, బోడల్ దిన్న, బూర్గుల్ తండా, పులగం బండ తండా, 3, పెంచికల్ దిన్న గ్రామపంచాయతీ బిల్డింగ్ లో పెంచికల్ దిన్న, వైకుంఠాపురం, జానలదిన్నె, 4,ఫతేపురం గ్రామపంచాయతీ బిల్డింగ్ లో ఫతైపురం, లాల్ లక్ష్మీపురం, బక్కయ గూడెం, మేడారం, 5, ముకుందాపురం గ్రామపంచాయతీ బిల్డింగ్ లో ముకుందాపురం, ఎల్లారం, దాచారం.6, సోమవారం గ్రామపంచాయతీ బిల్డింగ్ లో సోమవారం,కల్లూరు గ్రామంలో మూడో విడత నామినేషన్లు మూడో తారీకు నుంచి స్వీకరించబడతాయని మండల పరిషత్ అధికారి సోమ సుందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు

## జర్నలిస్టుల సంక్షేమం కోసం అన్ని యూనియన్‌లు కలిసి పోరాటాలు చేయాలి




హుజూర్ నగర్ డిసెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ టి యు డబ్ల్యు జే తలపెట్టిన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయనున్న టీజేఏటీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు,తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సలహాదారు ఉప్పల లక్ష్మణ్ సూచన మేరకు టిజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకటరమణారావు, రాష్ట్ర కార్యదర్శి ఘోరీ,ఎన్ యూ జే ఐ ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు బుధవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సమాచార శాఖ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ చేయనున్న ధర్నాకు మద్దతుగా తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి జే ఏ) కూడా పాల్గొని ధర్నాను విజయవంతం చేయనున్నామని టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ ,హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, బస్ పాసులు,ట్రైన్ పాసులు,ఇండ్ల స్థలాలు, ఇండ్లు తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం లభించాలని టి యూ బ్ల్యూ జే చేయతలపెట్టిన ధర్నాకు అన్ని సంఘాల నాయకులు పాల్గొని జర్నలిస్టుల సంక్షేమం కోసం అన్ని యూనియన్ లు కలిసి పోరాటాలు చేసినప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కరించబడతాయనిప్రభుత్వాలు స్పందించే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన అన్నారు సూర్యాపేట జిల్లా లోని అన్ని మండలాల టి. జే. ఏ.అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## శివాలయం దేవాలయంలో హుండీలెక్కింపు కార్యక్రమం

హుజూర్ నగర్ డిసెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ శివాలయము కార్తీకమాస హుండీ ఆదాయము రూ. 75,958/-లు ఏ హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానమునకు కార్తీక మాసంలో హుండీల ద్వారా వచ్చిన కానుకలను తెరిచి లెక్కించగా రూ. 75,958/-లుఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఇట్టి హుండీ ద్వారా వచ్చిన కానుకలు ఒక నెల 15 రోజులవని తెలిపారు. ఇట్టి లెక్కింపులో చిన్నం సురేష్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పసునూరి శ్రీనివాస్, పొనుగుబాటి అశోక్, బల్భునురి క్రాంతి రెడ్డి, పారేపల్లి సత్యనారాయణ, అర్చకులు రెంటాల శ్రీనివాస్ శర్మ మొదలగు వారు పాల్గొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పోటీలో ఉందామా..? వద్దా..?

**- గెలుపులో కీలకం కానున్న యువత**
**- డైలమాలో కొందరు అభ్యర్థులు**
**- గ్రామాల్లో సర్వే చేసుకుంటున్న పోటీదారులు**
**- తమకు పడే ఓట్లతో లెక్కలు**



నాగారం డిసెంబర్ 02. నిజం చెపుతాం..స్థానిక సంస్థల ఎన్నికల సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ పర్వం ముగిసింది. ఇక గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒక్కసారిగా స్థానిక సంస్థల రాజకీయ వేడి రగులు కుంది. ముఖ్యంగా నామినేషన్ వేసిన కొందరు సర్పంచ్ అభ్యర్థులు డైలమాలో పడ్డట్టు తెలుస్తుంది. అయితే ఎలక్షన్లో ఖర్చు చేద్దామా..? వద్దా..? చేస్తే గెలుస్తామా..? లేదా..? పోటీలో ఉందామా..? వద్దా..? అని ఆలోచనలో పడినట్టు తెలుస్తుంది. గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంది ఓటర్లు తమకు అనుకూలంగా ఉన్నారా..? లేదా..? అని అంతర్మదనం చెందుతున్నారట. అయితే పోటీలో ఉన్న మరికొందరు అయితే... తమకు పోటీ ఉంటే ఓడిపోతామని ఓట్లు డైవర్ట్ అవుతాయో అని పోటీలో ఉన్న అభ్యర్థులను గాలాలు వేస్తూ విత్ డ్రా కోసం బుజ్జగించే పనిలో పడ్డట్టు తెలుస్తుంది. దీంతో గ్రామాల్లో అభ్యర్థులు ఎవరికి వారే తమకు పడే ఓట్లు ఎన్ని..? పడని ఓట్లు ఎన్ని..? అని లెక్కలు వేసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఓటర్లు ఉన్నారా..? లేదా..? అని సర్వేలు కూడా చేయించుకుంటున్నారు. ఒకవేళ పోటీలో ఎంత ఖర్చు చేయాలి..? చేస్తే గెలుస్తామా..? అని ఆలోచనలు పడ్డట్టు తెలుస్తుంది. మరికొందరు అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు ధీమాతో ముందుకు వెళుతున్నారు. దీంతో గ్రామాల్లో స్థానిక రాజకీయ వేడి మొదలైంది. ముఖ్యంగా ఏ అభ్యర్థి గెలుపులోనైనా యువత పాత్ర కీలకము కానున్నట్టు తెలుస్తుంది. గ్రామ భవిష్యత్తు కూడా యువత చేతిలో ఉందని స్థానిక ఓటర్లు చర్చించుకుంటున్నారు. మరోపక్క గ్రామాలు సర్పంచ్ అభ్యర్థుల గెలుపు పై రోజు రోజుకు గ్రామ వాతావరణం మారుతుంది. గ్రామాల్లో ఓటర్ల నాడీ అంత చికటం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరికొందరు ఎవరికి వారే గెలుపు దేమాతో ముందుకు వెళుతున్నారు. మరోపక్క గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు గెలుపు పై రోజు రోజుకు గ్రామ వాతావరణం మారుతుంది. దీంతో మండలంలో ఆయా గ్రామపంచాయతీ లో ఓటర్ల నాడి ఏంటో ఎవరికీ అంతుచిక్కడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుండి ఈనెల 31 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ




సూర్యాపేట డిసెంబర్ 2(నిజం చెపుతాం) ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, డి .జె.లు ఉపయోగించవద్దు అన్నారు.

## ద్వారకుంట బిఆర్ఎస్ బలపరిచిన టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా చవుడా వెంకటరామయ్య నామినేషన్ దాఖలు

కోదాడ రూరల్, డిసెంబర్ 02 ( నిజం చెపుతాం )కోదాడ బిఆర్ఎస్ బలపరిచిన టిడిపి అభ్యర్థిగా కోదాడ మండలం ద్వారకుంట గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా చవుడా రామయ్య నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి చెవుడా రామయ్య మాట్లాడుతూ. గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని. అనేక మౌలిక సమస్యలపై ఏర్పాటుకు పాటుబడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి వీరబాబు, పెట్టల శోభన్ బాబు తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థిగా దొంతగాని అప్పారావు నామినేషన్ దాఖలు

కోదాడ రూరల్, డిసెంబర్ 02 ( నిజం చెపుతాం ) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజేపీ జనసేన ఫార్టీలు బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి దొంతగాని అప్పారావు మంగళవారం కాపుగల్లు లో భారీ జన సమూహంతో ఊరేగింపుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్ళి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దొంతగాని అప్పారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని రాష్ట్రం లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంట శ్రీనివాసరావు,బాడిషా వెంకట్, జిల్లా బోసు బాబు, ఓర్సు గోపి , కటికాల సతీష్, గుండెబోయిన రామకృష్ణ, బిజెపి కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ, బిజెపి మునగాల మండల మాజీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, గణేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, తోడేటి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కర్ల రాజేష్ కస్టడీ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**- గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ డిమాండ్**



గరిడేపల్లి డిసెంబర్ 2 (నిజం చెపుతాం)ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మంగళవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్, ఎంఎస్పి కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ సిఐల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి మీద హత్యాయత్నం, హత్య, మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఏ కేసు లేకుండానే, అరెస్టు వారంట్ లేకుండా 4 రోజుల పాటు కర్ల రాజేష్ ని అక్రమంగా అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని మరణానికి కారకులైన చిలుకూరు ఎస్ ఐ సురేష్ రెడ్డిని, కోదాడ రూరల్ సీఐ లను తక్షణమే విధులను తొలగించి, విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో 10వ తారీఖున కోదాడ పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా చలో కోదాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల నాయకులు ఉపాధ్యక్షులు దూరే వినోద్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, పిట్ట వెంకటేష్, మాచర్ల వెంకటేశ్వర్లు, నకిరేకంటి రవి, పిట్ట నాగరాజ్, కొత్తపల్లి పవన్, మచ్చ ఆదా%శీ%, బచ్చలకూరి రాంబాబు, మచ్చ వేణు, శంకర్ దాదా, కుందేటి రాజశేఖర్, వీరబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

## వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

నేరేడుచర్ల, డిసెంబర్ 2/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణానికి చెందిన నల్లమిల్లి ఆది శేషగిరిరావు సతీమని వనజ మంగళవారం గుండె జబ్బుతో మృతి చెందగా ఆమె నేత్రాలను వాసని, వనితా క్లబ్బుల అధ్వర్యంలో డైమండ్ నేత్ర నిధికి ధానం చేశారు. వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సాధారణ మృతి చెందిన వెంటనే నేత్రాలను దానం చేసినట్లు అయితే మరో ఇద్దరికి చూపు కల్పించిన వారు అవుతారని అన్నారు. వనజ నేత్రాలను దానం చేయడానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో డైమెండ్ నేత్రాలయ ఐయన్ చైర్మన్ రమేశ్, వాసవి, వనితా క్లబ్బులు సభ్యులు గరిణె జ్యోతి, కొత్త లక్ష్మన్, నటరాజు, పుల్లయ్య, శ్రీను, అశోక్, రామ్మూర్తి, పరమేశం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..



## ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి**



నేరేడుచర్ల, డిసెంబర్ 2/నిజం చెపుతాం న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేయకుండా మాయ మాటలతో కాలక్షేపం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ వాహనాలలో, హెలిక్యాప్టర్లలో తిరుగుతూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని పత్రికలలో, టీవీలలో పెద్ద పెద్ద అక్షాలతో వస్తున్నప్పటికీ ఎన్నికల కమీషన్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవపాలస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యవహారం చూస్తూంటే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజేపీ కుమ్మక్కయినట్లు ఉందన్నారు. అందుకోసమే సీఎం ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తుంటే కనీసం ప్రశ్నించడం లేదన్నారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల ఎన్నికలు జరిగిన జుబ్లీహిల్స్ కూడా దొంగ ఓట్లు చాలా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరూపించినప్పటికీ ఎన్నికల కమీషన్ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఎదురు దెబ్బతగులుతుందనే భయంతనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారిగా ప్రచారం చేస్తున్నారని, గతంలో ఎన్నడూ కూడా స్థానిక ఎన్నికల్లో సీఎం ప్రచారం చెయ్యలేదని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ చివరికి బీసీలనే మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో 12,133 గ్రామ పంచాయతీలు ఉండగా ఎస్సీలకు 17శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 28శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. అలెక్కన చూసిన బీసీలకు సుమారు 9 వేల గ్రామ పంచాయతీలు కేటాయించాల్సి ఉండగా కేవలం 2146 గ్రామ పంచాయతీలను మాత్రమే కేటాయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సక్రమంగా ఎక్కడ అమలవుతున్నాయో చేపించాలన్నారు. అవినీతిలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ముకుమార్ రెడ్డిలు పోటీలు పడుతున్నారని హెద్దేవచేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇచ్చిన హామీలపైన నిలదీయాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్లు అడిగే నైతిక హక్కు వారికి లేదన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయ్యాలని, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిపించుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక సైనికుడిలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అలబండి సురుశ్బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, నాయకులు కే. ఎల్. ఎన్ రెడ్డి, రాములు, పిచ్చిరెడ్డి, సుదర్శన్, శ్రీరామ్మూర్తి, సైదిరెడ్డి, శ్రీను, వెంకన్న, లచ్చి రెడ్డి, రాజేశ్ తదితరుల ఉన్నారు.

## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత చారి వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

**-బీసీ జేఏసీ నాయకుడు భాస్కర్.**

నేరేడుచర్ల, డిసెంబర్ 2/నిజం చెపుతాం న్యూస్ : తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంత చారీ వర్ధంతిని ఈనెల 3న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని బీసీ జేఏసీ సంఘ నాయకుడు జింకల భాస్కర్ కోరారు. మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా నవంబర్ 29 న హైదరాబాద్లోని ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిపైన పెట్రోల్ పోసుకొని జై తెలంగాణ అని నినాదాలు చేశాడని, చివరికి చికిత్స పొందుతూ డిసెంబర్ 3న మరనించాడని తెలిపారు. ఆయన త్యాగానికి గుర్తుగా డిసెంబర్ 3న ఆయన వర్ధంతిని గ్రామ గ్రామాన జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, తెలంగాణ ఉధ్యమకారుల వేదిక నియోజకవర్గ కన్వీనర్ రాపోలు నవీన్, బీసీ సంఘం నాయకులు చిలకరాజు శ్రీను, ఆకుల జగతయ్య, కొమరాజు వెంకట్, వినయ్ తదితరులు పాల్గొన్నారు



## చట్టాన్ని ధిక్కరిస్తే చర్యలు తప్పవు - ఎస్సై ఇమ్రాన్ ఖాన్

నేరడిగొండ డిసెంబర్ 02 (,నిజం న్యూస్, రిపోర్టర్ )ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో ఈరోజు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ గ్రామ ప్రజలతో సమావేశమై మాట్లాడుతూ, గ్రామంలో ఎవరు మద్యాన్ని అమ్మ రాదని అమ్మినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా యువత కూడా మద్యానికి, గంజాయి కి మత్తుకు బానిస కాకూడదని, రోడ్లపై పాఠశాలల్లో మద్యం సేవించినచో, కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎలక్షన్లలో ఎవరైనా అల్లర్లు సృష్టించినచో వారిపై కూడా చర్యలు తప్పవని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు లైసెన్సులు లేకుండా బైకులు నడిపినచో బైకు నడిపిన వారిపై,వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకొని బైకులు సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.




## మండల ఓబీసీ అధ్యక్షుడిగా మొగిలి నాగరాజుకు నియామకపత్రం

నిజం న్యూస్ డిసెంబర్ 02( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన నేపధ్యంలో, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం చేతుల మీదగా మొగిలి నాగరాజుకు ఏన్కూర్ మండల ఓబీసీ అధ్యక్షుడి నియామకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు నాగ సీతారాములు, మాజీ మార్కెట్ ఉపాధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, జిల్లా ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ గజ్జి సూర్యనారాయణ పాల్గొన్నారు.నూతన మండల ఓబీసీ అధ్యక్షుడు మొగిలి నాగరాజు తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,మార్కెట్ చైర్మన్ లచ్చిరాం నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతం దిశగా మొగిలి నాగరాజు సేవలపై నాయకులు నమ్మకం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఏంకూరు మండలంలో నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన కల్లూర్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

నిజం న్యూస్ డిసెంబర్02( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏనుకూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ సెంటర్లను పరిశీలించారు. అదేవిధంగా మరో నామినేషన్ సెంటర్ లింగన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు.నామినేషన్ ప్రక్రియలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూర్ డి ఎల్ పి ఓ విజయలక్ష్మి, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ, ఆర్ ఐ శ్రీనివాసరావు, సూపరిండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, లింగన్నపేట పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు





# ఇది గ్రామీణ క్రీడా మైదాన ప్రాంగణం అనుకుంటే పప్పులో కాలేసినట్టే

నిజం న్యూస్ నవంబర్30( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)సేవాలాల్ సేనజూలూరుపాడు మండల అధ్యక్షులు బానోత లక్ష్మణ్నాయక్ కొందరు ప్రేవేట్ ట్రేడర్స్ ఆ చుట్టుపక్కల భూములను దెగ్గర లీజ్ కి తీసుకొని పత్తి కొనుగోలు చేస్తుంటే..మరి కొంతమంది ప్రేవేట్ ట్రేడర్స్ ఏకంగా గత ప్రభుత్వం ఎర్పాటు చేసిన క్రీడా మైదానంలో పత్తి కొనుగోలు చేస్తున్నారు వీరికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు..? క్రీడా మైదానంలో ఉన్న కొన్ని వ్యాయమ పరికరాలను ప్రేవేట్ ట్రేడర్స్ తొలగించి వ్యాపారులు చేస్తున్నారు...పెద్దలు కానీ యువత కానీ చలికాలంలోవాకింగ్,యోగ,వ్యాయములు చేస్తారు తీరా చుస్తే క్రీడా మైదానంలో పత్తి కొనుగోలు జరుగుతున్నవి...ఇది అధికారులకే తెలియాలి ...ఇక్కడ పరిస్థితి అంత్యర్యం ఏమిటి అనేది...కొందరు ప్రేవేట్ ట్రేడర్స్ భూములు లీజ్ కి తీసుకున్నారు వ్యాపారం చేస్తున్నారు,మరి కొంతమంది ప్రేవేట్ ట్రేడర్స్ మాత్రం క్రీడా మైదానంలో పత్తి కొనుగోలు.. వీటిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు జై సేవాలాల్ సేన






# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- ఎస్పీ డాక్టర్ వినీత్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 ( నిజం చెపుతాం)ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం.శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ డిసెంబర్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# గీతజయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 ( నిజం చెపుతాం)గీత జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించాలని భగవద్గీతను ప్రతి పాఠశాలల్లోవిద్యార్థులకు బోదించాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు విద్యశ్రీ గోవర్ధన్ శారి కోరారు. సోమ వారం జిల్లాకేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గీత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు శ్రీ కృష్ణ పరమాత్ముని చిత్ర పటానికి భగవద్గీత గ్రంథాలకు పూజ లు నిర్వహించి భక్తులకు భగవద్గీత పుస్తకాలతోపాటు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా విద్యశ్రీ గోవర్ధన్ శారి మాట్లాడుతు భగవద్గీత పఠనం వలన ఆత్మ జ్ఞానం పెంపొంది జీవన శైలి విధానం మార్పుకు దోహద పడుతుందని ప్రతిఒక్కరు నిత్యం భగవద్గీత పఠనం అలవార్చుకోవాలని అన్నారు



ఈకార్య క్రమంలోమఠం కమిటి ఉపాధ్యక్షుడు రామకృష్ణ కళ్యాణి, దేవదత్త డగె, సంగనర్సింహులు, కిరణ్ డగే, అంబ్రెష్ డగే అర్చకులు రామకృష్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శక్తిపీఠం సురభి గోశాలకు గ్రాసమును(గడ్డి ) ను దానం చేసిన రైతు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 ( నిజం చెపుతాం)శక్తి పీఠం – శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం ఆధ్వర్యములో నారాయణపేట జిల్లా కేంద్రములో నిర్వహింప బడుతున్న శక్తి పీఠం సురభి గోశాలకు నారాయణపేట మండలం జిలాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు బసంత్ రెడ్డి 2ట్రాక్టర్ల గడ్డిని దానంగా సమర్పించారు. శక్తి పీఠం చేస్తున్న గోసేవలో తాము భాగస్వాములైనందుకు శక్తి పీఠం తరపున , శక్తి పీఠం సురభి గోశాల తరపున బసంత్ రెడ్డికి వారి సమస్త కుటుంబ సభ్యులకు శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శక్తి పీఠం సురభి గోశాలకు వరిగడ్డి, సొప్ప, పచ్చిగడ్డి, తదితర వస్తురూపంలో దాతలు దానం సమర్పించుకోవచ్చునీ తెలిపారు.పూర్వికుల, పెద్దల దినవారాల సందర్భంగా , వారి జ్ఞాపకార్థం కూడా గోశాల కు దానము సమర్పించు కోవడం జరుగుతుందనీ లో తెలిపారు.గౌరక్షణకు ముందుకు వస్తే ముక్తి లభిస్తుందని అన్నారు.



# టప్పాఛ బుత్ర పిఎస్ లో ఉచిత కంటి శిబిరం

గండిపేట్ డిసెంబర్ 2 (నిజం చెపుతాం): టప్పాఛ బుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో మాక్స్ విజన్ హాస్పిటల్ వారు మంగళవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి శిబిరంలో ఏసిపి మున్వర్, సిఐ డి. రాజు, అడిషనల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై లు సాయి వంశీ, రాజు, వరలక్ష్మి, అంజత్ తోపాటు కులుసుంపుర పోలీస్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు.



# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు

**- సర్పంచ్ ఎన్నికల వేల రావిర్యాల గ్రామ కాంగ్రెస్ కు షాక్**

**- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం తీసుకున్న రావిర్యాల కాంగ్రెస్ నాయకుడు**






షాద్ నగర్ డిసెంబర్ 2( నిజం చెపుతాం)బీసర్పంచ్ ఎన్నికలవేల కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. జిల్లేడు చౌదరిగూడ మండలం రావిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కమ్మరి శివకుమార్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు, రాష్ట్ర సంక్షేమ సారధి, రైతుల పక్షపాతి కేసీఆర్ నాయకత్వంపై బలమైన నమ్మకం ఉందని భావనతో గులాబీ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయాని, రైతులు సంతోషంగా జీవనం సాగించారని పేర్కొన్నారు. గ్రామాలలో సైతం సర్పంచ్ ఎన్నికల్లో గులాబీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ప్రకటనలను, వాగ్దానాలను ప్రజలు గ్రహించి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, సకల జనులకు సంక్షేమం అందించాలని ఉద్దేశంతో కేసీఆర్ పదేళ్లపాటు పరితపించారని, ఇందులో భాగంగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్తు, బీసీ బందు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, రావిర్యాల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నీల నర్సింలు, నాయకులు వెంకటేష్, చిల్ల వెంకటయ్య, జహంగీర్, కృష్ణయ్య, పురుషోత్తం, భీమయ్య, నర్సింలు, చిప్ప నిజలింగం తదితరులు పాల్గొన్నారు.

# అందుగుల కాంగ్రెస్ అభ్యర్థిని అభినందించిన ఎమ్మెల్యే

**- కసిరెడ్డి నారాయణరెడ్డి...**

మాడ్గుల డిసెంబర్ 2(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామానికి చెందిన బండపల్లి మధును గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బండపల్లి మధు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని రాష్ట్ర పొల్యూషన్ కమిషన్ నెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ లను కలవగా గ్రామం నుంచి మంచి మెజార్టీతో విజయం సాధించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు కొప్పుల శేఖర్ గౌడ్, పాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు మాజీ సర్పంచ్ బుర్రి మైబయ్య



వెంకటయ్య మాజీ వార్డ్ సభ్యులు రాడంపల్లి రమేశ్ పార్టీ పెద్దలు సీత వెంకటయ్య దామెర్ల వెంకటయ్య బైకని మల్లయ్య బైకని రమేష్ కొప్పుల మహేష్ గ్యార సంజీవ వేణుగోపాల్ శివ తదితరులు పాల్గొన్నారు.

# బైకు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్






**- 13 బైకులను స్వాధీనం చేసుకున్న మాదాపూర్ పోలీసులు....**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బైకు దొంగతనంకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మాదాపూర్ పోలీసులు మోటార్ సైకిళ్ల ల సాధారణ తనకిలలో భాగంగా , మాదాపూర్ పోలీసులు వై ఎస్ ఆర్ విగ్రహం, 100 ఫీట్ రోడ్డు, మాదాపూర్‌లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలను నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడం తో వ్యక్తిని పట్టుకొని విచారించగా అప్పటికే అతనిపై బైక్ దొంగతనం కేసులున్నట్లుగా గుర్తించి పట్టుకున్నారు. నిందితుడిని విచారించగా, అతని నుంచి ₹5,50,000/– (ఐదు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన పదమూడు (13) దొంగిలించబడిన బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడి పూర్తివివరాలలోకి వెళితే దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని నాగర్ కర్నూల్ జిల్లా తలకపల్లె గ్రామానికి చెందిన ముద్దెమైన్ కురమయ్యగా గుర్తించారు నిందితుడిపై గతంలో మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో 379 ఐపీఎస్ సెక్షన్ల కింద 2023లో రెండు బైక్ దొంగతనం కేసులు (క్రైమ్ నెం. 1265/2023, 1417/2023) నమోదై ఉన్నాయిరికవరీ చేయబడిన వాహనాలురికవరీ చేసిన 13 వాహనాలలో:10 కేసులు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనివే.మిగిలినవి కేపీహెచ్‌బీ పీఎస్, కూకట్‌పల్లి పీఎస్, మరియు నాగర్‌కర్నూల్ పీఎస్ పరిధిలో నమోదైన ఒక్కో కేసుకు సంబంధించినవి. ఈ రికవరీలో హీరో గ్లామర్, హీరో ప్యాషన్, టీవీఎస్ జూపిటర్, టీవీఎస్ స్టార్ సిటీ, యాక్టివా 4జీ, యాక్టివా 6జీ, స్ప్లెండర్ వంటి వివిధ రకాల వాహనాలు ఉన్నాయి. పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపిన పోలీస్ ఉన్నతాధికారులు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ, మాదాపూర్ జోన్ మార్గదర్శకత్వంలో పనిచేసిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఎస్ హెచ్ ఓ మాదాపూర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మరియు క్రైమ్ సిబ్బంది చూపిన చక్కటి జట్టుకృషిని అభినందిస్తూ, వారికి తగిన రీతిలో బహుమతులు అందిస్తామని సైబరాబాద్ పోలీస్ అధికారులు ప్రకటించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, హాఫిజ్ పేట్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకి దుప్పట్ల పంపిణీ..

శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మంగళ వారం హాఫిజ్ పేట్ లో బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యం లో జి హెచ్ ఎం సి మున్సిపల్ పారిశుద్య కార్మికుల సేవలను గుర్తించి చలికాలం సందర్భంగా వారికి దుప్పట్లను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్టిక్ గవర్నర్ విజయ్ లక్ష్మి, పద్మావతి, డిస్టిక్ క్యాబినెట్ జనరల్ మర్రి ప్రవీణ్, షిఫ్ట్ గవర్నర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ కృష్ణ గౌడ్, రీజనల్ చైర్మన్ రమణ, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రీజనల్ కోఆర్డినేటర్ లక్ష్మిరెడ్డి, కరుణాకర్ గౌడ్ , ఆనంద్ గౌడ్, నర్సింహా గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ . వెంకటేష్ గౌడ్ , శంకర్ యాదవ్ , శ్రీహరి గౌడ్ ,బాబు గౌడ్ ,మల్లేష్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు హాఫీజ్ పేట్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.



# నాందేడ్ పరువు హత్య కేసులో మరో ట్విస్ట్..

ప్రేమను అంగీకరించినట్లే నటించారు. అతనిని తమతో కలుపుకున్నట్లు నాటకమాడారు. ఏడు నెలల క్రితం కూతురి ప్రియుడితో కలిసి ఆనందంగా డ్యాన్స్ చేసిన ఆ తండ్రే.. ఇప్పుడు అతని పాలిట యముడయ్యాడు. పక్కా ప్రణాళికతో, నమ్మించి గొంతుకోసిన ఈ దారుణ పరువు హత్య మహారాష్ట్రలోని నాందేడ్‌లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ నమ్మకద్రోహానికి కుప్పకూలిన ఆ ప్రియురాలు, తన ప్రియుడి నిర్జీవ దేహానికే తాళి కట్టి, సమాజానికి ఓ నిశ్శబ్ద ప్రశ్నను సంధించింది.నాందేడ్‌కు చెందిన అంచల్ మామిడ్వార్ (21), అదే ప్రాంతానికి చెందిన సాక్షం టేట్ (20) మూడేళ్లుగా గాఢంగా ప్రేమించుకుంటున్నారు. అయితే, సాక్షం దళిత వర్గానికి చెందినవాడు కావడంతో, అగ్రవర్ణానికి చెందిన అంచల్ కుటుంబం వీరి ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించింది.

# డిసిసి అధ్యక్షురాలుగా నియామక పత్రం అందుకున్న డా"భూక్యా ఉమా మురళి నాయక్

**- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి ఎదురులేదు....**
**- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంట**




మహబూబాబాద్, 02,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) బుధవారం గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగిందిఈ సమావేశానికి ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ,సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రులు ,పార్టీ సీనియర్ నాయకులు వీరితో పాటు మహబూబాబాద్ నూతన డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ హాజరయ్యారు నూతనంగా ఎన్నికైన డా"భూక్యా ఉమా మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు నియామకపత్రాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చేతులమీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా డీసీసీ దా"ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళల కృషి చేస్తాని అంతే కాకుండా మానుకోట జిల్లా కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు అంతేకాకుండా నా మానుకోట జిల్లాలో బూతు స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకత్వాన్ని బలోపేతం చేయడం తో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు నిరుపేదల అభివృద్ధికోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జిల్లాల్లో ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని ఏ సమయంలోనైనా కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ హూ ఎంపికైన మానుకోట క్రీడాకారులు

**- దార హృషి కేష్ జై, రేసు తనయ్**
**- వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి**





మహబూబాబాద్, 02,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) ఇటీవల వరంగల్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ లో మానుకోట పట్టణానికి చెందిన హృషి కేష్ జై,,తనయ్ లు ఎన్నికైనట్లు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా డిసెంబర్ ఈ నెలలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు వీరు మానుకోట పట్టణానికి చెందిన ఇద్దరు ఆడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎన్నికైన వారిని బి అజయ్ సారధి రెడ్డి అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రానున్న ఐపీఎల్ రంజి జాతీయస్థాయికి వీరు ఇద్దరు ఎదగాలని మానుకోట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు ఈ సందర్భంగా మానుకోట క్రీడలకు పుట్టినిల్లు అన్ని వందలాదిమంది ఈ ప్రాంతం నుండి భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా కోచ్ మెతుకు కుమార్ వీరికి అభినందనలు తెలిపారు.

# సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేషంను పరామర్శించిన రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 2(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేశం మాతృమూర్తి ఆకారపు లక్ష్మి నర్సమ్మ ఇటీవల పరమపదించగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ దివంగత లక్ష్మీనరసమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేశం తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమ్మగారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడు ఆ కుటుంబానికి బాధను భరించగల ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆకారపు లక్ష్మి నర్సమ్మ చేసిన సేవలు, మానవ విలువలు, కుటుంబంపై చూపిన మార్గదర్శకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి పోతాయని లక్ష్మి నర్సమ్మ కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు, బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా,,సంఘాని మల్లేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బీమగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ ధ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్ , ప్రైజ్ కుమార్ యాదవ్, జిల్లా బీసీ యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు ఒర్సు సాంబయ్య, లక్కర్ల రమేష్, చిలువేరు కొమ్మాలు, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గండ్ర శ్రీనివాస్, శీలంశెట్టి రాజేందర్ పెరక, బీసీ నాయకులు పంజాల రాజు, దుగ్గొండి మండల నాయకులు నన్నే రాజు, కొలిపాక సుధాకర్, దండు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ డే సందర్భంగా అవగాహన సమావేశం



మహబూబాబాద్, డిసెంబర్.02, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) ఆశ దేను పురస్కరించుకుని జిల్లాలోని ఆశ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఒక ప్రత్యేక జూమ్ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ముందువరుసగా వ్యవహరిస్తూ, గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను చేరవేయడంలో అత్యంత ముఖ్యమైన భూమిక పోషిస్తున్నారని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాల లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.ఏ ఎన్ సి చెకప్స్, రక్తపరీక్షలు, హీమోగ్లోబిన్ పరీక్షలు, బి.పీ పరీక్షలు, అల్ట్రాసౌండ్ వంటి సేవలను సమయానుకూలంగా అందించేందుకు ఆశలు కుటుంబ స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. జబ్బులు, ప్రమాద సూచనలు, అనీమియా, హై రిస్క్ గర్భధారణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో సిజేరియన్ శాతం తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచేందుకు గర్భిణీ స్త్రీలకు సరైన అవగాహన ఇవ్వాలని తెలిపారు.ప్రసూతి సేవలు అందిస్తున్న పీహెచ్ సి లు,సి హెచ్ సి ల్లో డెలివరీ పాయింట్లు బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో 100% టీకాకరణ సాధించేందుకు ఆశలు కృషి చేయాలని ఆదేశించారు పిల్లల్లో పోషకాహార లోపం రాకుండా రియల్ టైమ్ మానిటరింగ్ చేయాలని సూచించారు. గర్భిణులకు ఐ ఫ్ ఏ టాబ్లెట్లు, కాల్షియం, పోషకాహార మార్గదర్శకాలు తప్పకుండా అందించాలని తెలిపారు.బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల ల నియంత్రణ కోసం 30 ఏళ్ల పైబడిన ప్రతి వ్యక్తికి స్క్రీనింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని సూచించారుఎన్ సి డి రిజిస్టర్ను అప్డేట్ చేయడం, రెగ్యులర్ ఫాలోఅప్ చేయడం, మందుల సమయానుకూల సరఫరాను నిర్ధారించాలన్నారు జిల్లాలో చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శిశువులు, వృద్ధులు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి,వెచ్చని బట్టలు ధరించడం,రాత్రి వేళలు బయట తిరగక పోవడం,వేడి ఆహారం తీసుకోవడం వంటి సూచనలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు.ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్నిరియల్ టైమ్లో నమోదు చేయడం,పోర్టల్ డేటా అప్డేట్ చేయడం,హౌస్-హోల్డ్ సర్వే ఖచ్చితత్వం పాటించడం వంటి అంశాల్లో ప్రతి ఆశ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.సారంగం డా.లక్ష్మీనారాయణ డా.నాగేశ్వర్ రావు,డిప్యూటీ డెమో కే.ప్రసాద్,కే.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్ ,రామకృష్ణ హెచ్.ఇ.ఒ.,నిలోహిణ డి.పీ.ఒ, సామిత్ డి.డి.ఎం , సక్కుబాయి ఇంచార్జి డి.పై.హెచ్.యెన్.ఒ, వైద్య అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు,ఏ ఎన్ ఎమ్ లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...!!



మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 2 (నిజం న్యూస్) స్థానిక మండల పరిధిలోనితెలంగాణ మోడల్ స్కూల్ నెల్లికుదురు లో ఆర్థిక అక్షరాస్యత పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు నవీన్ సాయి హాజరై తమ అమూల్యమైనటువంటి సూచనలు సలహాలు, విద్యార్థులకు బ్యాంకు కు సంబంధించిన సేవింగ్ ఖాతా తెరవడం ఖాతాను వినియోగించడం ఈమధ్య జరుగుతున్నటువంటి సైబర్ మోసాలను అరికట్టడంలో విద్యార్థుల యొక్క పాత్రను వివరించడం జరిగింది ఈ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రిన్సిపల్ జి ఉపేందర్ రావు మరియు వాణిజ్య శాస్త్ర ఉపాధ్యాయులు తుమ్మ సతీష్ వివరించారు.విద్యార్థులకు వివిధ అంశాల పైన వ్యాసరచన బొమ్మలు గీయడం ఉపన్యసించడం బృంద కార్యకలాపాలు క్విజ్ పోటీలను నిర్వహించడం బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో 6 వరాలు సైబర్ క్రైం అవగాహన సదస్సు



**- ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్" కార్యక్రమంలో సైబర్ అవగాహన పోస్టర్ విడుదల చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్**

మహబూబాబాద్, 02,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాలను నియంత్రించడం, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపు కోసం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో 02.12.2025న నిర్వహించిన "ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్" ప్రారంభోత్సవ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది డిజిపి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని యూనిట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీ జీ ఎస్ బి) నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త "ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ " ఆరు వారాల సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్ ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్స్ ఆవిష్కరించి విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేసారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూసైబర్ మోసాలు రోజురోజుకు కొత్త పద్ధతులతో పెరుగుతున్నాయి ప్రతి ఇంటికీ, ప్రతి విద్యార్థికీ, ప్రతి ఉద్యోగికీ సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి అన్నారు ఈ 6 వారాల రాష్ట్రవ్యాప్త కార్యక్రమం ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుంది మహబూబాబాద్ జిల్లా కూడా ఈ డ్రైవ్ను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తుంది" అని తెలిపారు"ఓ చిన్న క్లిక్%% ఓ చిన్న నమ్మకం%% మనుషులను లక్షలు కోట్లు కోల్పోవడానికి దారి తీస్తోంది అందుకే తెలియని లింక్స్, తెలియని కాల్స్, తెలియని అప్లికేషన్స్ నేరాళ్ల వల అని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని చెప్పారు క్యాంపెయిన్ 6-వారాల థీంలు1వ వారం ు సైబర్ సారథి 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్ ప్రాముఖ్యత 2వ వారం ు స్కాం సే బాచోడిజిటల్ అరెస్టులు, సెక్స్టార్షన్, సైబర్ స్లేవరీ 3వ వారం ు పైసా పీలం ఇన్వెస్ట్మెంట్ మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, లోన్ యాప్ మోసాలు 4వ వారం ు హర్ స్క్రీన్ సురక్షిత్ హ్యాకింగ్, ర్యాన్సమ్‌వేర్, ఆన్‌లైన్ గేమింగ్/బెట్టింగ్ ప్రమాదాలు 5వ వారం మేర లాగిన్ మేర రూల్ ఐడెంటిటీ థెఫ్ట్, ఓటీపీ/కె వై సి మోసాలు 6వ వారం విమెన్ %ు చైల్డ్ సేఫ్టీ డేటింగ్ యాప్ ట్రాపింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ స్టాకింగ్జిల్లాలో చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలు పోలీస్ స్టేషన్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లలో మాస్ అవగాహన స్కూల్స్, కాలేజీలలో ప్రత్యేక క్లాసులు %ు% ఇంటరాక్టివ్ సెషన్లు షార్ట్ వీడియోలు, సోషల్ మీడియా క్యాంపెయిన్లు ఆడియో క్లిప్స్, జింగిల్స్, ఫ్లాష్ మాబ్స్ విద్యార్థుల కోసం పోస్టర్/మ్యూరల్ పోటీలు ఇన్ఫ్లూయెన్సర్లతో అవగాహన వీడియోలు క్యూ ఆర్ ఆధారిత అవగాహన పోస్టర్లు రియల్ టైమ్ సైబర్ మానిటరింగ్ %ు% రాపిడ్ యాక్షన్ టీమ్స్ సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కి కాల్ చెయ్యాలి (గోల్డెన్ అవర్లో డబ్బు బ్లాక్ చేసే అవకాశం ఎక్కువ)అదే సమయంలో ఎన్ సి ఆర్ పి పోర్టల్లో ఫిర్యాదు చేయాలి:డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్‌క్రైమ్.గోవ్.ఇన్ఎన్ సి ఆర్ పి లో ఫిర్యాదు చేస్తే ు సంబంధిత పోలీసులు %ు% బ్యాంక్ టీమ్‌లు వెంటనే పని ప్రారంభిస్తాయి ప్రజలకు విజ్ఞప్తి"ఏ అనుమానాస్పద లింక్, మెసేజ్, కాల్%% నమ్మకండి. మోసపోతే వెంటనే 1930కి కాల్ చేసి,ఎన్ సి ఆర్ పి లో ఫిర్యాదు చేయండి. మీ జాగ్రత్తే మీ భద్రత" అని స్పష్టం చేశారుమహబూబాబాద్ పోలీస్ ు సైబర్ మోసాలకు 'ఫుల్ స్టాప్ ' పెట్టడానికి సిద్ధంగా ఉందని ఎస్పీ స్పష్టం చేసారు ఈ కార్యక్రమం లో డిఎస్పీ తిరుపతి రావు, గంద్రతి మోహన్,సీఐ మహేందర్ రెడ్డి ఎస్.ఐ కరుణాకర్, మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఎన్.సీ.సీ కాడేట్స్, భరోసా, కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.



# దామ్యతండా బిజెపి అభ్యర్థిగా ప్రవీణ్ నాయక్



మహబూబాబాద్, 02,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ఆదేశాలతో మహబూబాబాద్ మండలంలోని దామ్యతండా గ్రామపంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా బానోతు ప్రవీణ్ నాయక్ గారు నామినేషన్ వేశారు ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ హుస్సేన్ నాయక్ సహకారంతో తండా అభివృద్ధికి కృషిచేస్తానని దామ్యతండ గ్రామపంచాయతీకి తన సొంత స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని ఇది గ్రామపంచాయతీలోని ప్రతి యువకుడికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి తండకి సైడ్ డ్రైనేజీలు సెంట్రల్ లైటింగ్ అదేవిధంగా సిసి రోడ్ల నిర్మాణం చేపడతానని మరియు తండా ప్రజలందరికీ ప్రతిరోజు గ్రామపంచాయతీలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు అదేవిధంగా నా మీద నమ్మకంతోనే బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన హుస్సేన్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు కావున దామ్య తండా గ్రామపంచాయతీ ప్రతి ఓటరు ఆలోచించి నా విజయానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తండావాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనసంద్రోహంగ జనగాం పాండు సర్పంచ్ అభ్యర్థి నామినేషన్





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 02 (నిజం చెప్తుతాం)భువనగిరి మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జనగాం పాండు మంగళవారం ఈరోజు అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జనగాం పాండుకు మద్దతు తెలుపుతూ...తుక్కాపురం గ్రామం నుండి అనాజిపురం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా మరియు మహిళలు ఆటోల్లో వచ్చి నామినేషన్ దాఖలు సమర్పించారు. తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జనగాం పాండు మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్,యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ్ సంఘము అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ నల్లమాస శారదా సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ రెడ్డి,పడమటి జైపాల్ రెడ్డి,గూడూరు బాల్ రెడ్డి,జక్కిడి శేఖర్ రెడ్డి,కొల్లోజు వెంకటేష్ చారి,జనగాం ఇంద్రారమ్మ,రత్నాపురం పురుషోత్తం వార్డు మెంబర్స్ అభ్యర్థి జనగాం ఇంద్రారమ్మ,రత్నాపురం శ్రీకాంత్,జనగాం మహేష్,రాసాల క్రాంతి యాదవ్,రాసాల లింగస్వామి యాదవ్, రాసాల క్రాంతి యాదవ్,వల్లపు సతీష్ యాదవ్,ముంత కృష్ణవేణి,దొమ్మటి భాగ్యలక్ష్మి,ఎల్లకొండ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఐదవ వార్డు అభ్యర్థిగా బైరు శివాజీ గౌడ్ నామినేషన్

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 02 (నిజం చెపుతాం):- స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా రెండవ విడతలో మూడవ రోజు భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఐదవ వార్డు అభ్యర్థిగా బైరు శివాజీ గౌడ్ మంగళవారం నామినేషన్ కేంద్రంలో దాఖలు చేశారు. ఈ సందర్భంగా శివాజీ



మాట్లాడుతూ..ఐదవ వార్డు డ్రైనేజీ వాటర్ సమస్య లేకుండా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బైరు శివాజీ గౌడ్ అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నన్ను ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేస్తా..

### -ఇంద్రియాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దిరావత్ వెంకటేష్ నాయక్
### -పుట్టిన ఊరికి సేవ చేయడమే నా ధ్యేయం

భూదాన్ పోచంపల్లి,నవంబర్ 02,(నిజం చెపుతాం):యాదాద్రిభువనగిరి జిల్లా,భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బరిలో దిరావత్ వెంకటేష్ నాయక్ ఉన్నారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు ప్రాధాన్యతను ఇస్తూ,గ్రామ ప్రజలు తనను గ్రామ సర్పంచ్ గా అధిక సంఖ్యలో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పత్రికా ముఖంగా ఆయన అన్నారు.గ్రామంలోని సమస్యలను తీర్చడానికి కంకణ బద్రుడనై



గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని,పేదల కష్టాలు తీర్చడానికి మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# భువనగిరి పట్టణ పెద్ద చెరువు క్రింద చేతికి వచ్చిన వరి పంటలను నీళ్లలో మునగకుండా కాపాడాలి





### - ఇరిగేషన్ శాఖ ఎస్సీ రవీందర్ ని కోరిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్
### - వెంటనే తాతనగర్ ఆలూగు నుంచి ఆరు మోరీల కాల్వ వరకు
### - ఆరు మోరీల కాల్వ నుండి యాదనోని చెరువు వరకు కెనాల్ నిర్మాణం చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 02(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు కింద ఉన్న రైతుల అందరూ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ దగ్గరకు వచ్చి మేము పండిస్తున్న మా వరి పొలాల పంట చేతికి వచ్చినవి భువనగిరి చెరువు లీకేజీ వల్ల నీళ్లల్లో మునిగి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ..మేము పండించిన పంట పూర్తిగా నీళ్లలో మునిగిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని తెలపడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఎస్సీ రవీందర్ ని పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన రైతుల బృందంతో కలిసి చెరువు కింద ఉన్న పొలాల సంబంధించిన రైతులను కాపాడాలి వాళ్లు పండించిన పంట నీళ్లల్లో మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతుల పొలాల వెంట కాలువ కెనాల్ నిర్మాణం చేయాలని కోరారు పెద్ద చెరువు నీళ్లను రిజర్వాయర్ గా ప్రకటించి భూగర్భ జలాలు ఉండే విధంగా రానున్న రోజులలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా చూసి భువనగిరి చెరువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాకుండా కాలం నుండి వృధా పోకుండా మరమ్మత్తులు చేసి చెరువులో నీళ్లు నిలువ ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఇరిగేషన్ ఈఈ శైలేందర్ మాట్లాడుతూ...సంబంధిత అధికారులను ఇరిగేషన్ శాఖ ఈఈ శైలేందర్ డీఈ పట్టణ ఏఈ వెంటనే భువనగిరి పెద్ద చెరువును లీకేజీలను ఆపే విధంగా కాలువను కెనాల్ కాల్వగా నిర్మాణం చేయుటకు ప్రణాళికలను సిద్ధం చేయాలని రైతులను ఇబ్బందులను తొలగించే విధంగా చర్యలను చేపట్టాలని ఆదేశించడం జరిగింది. కాళేశ్వరం ఈఈ కుర్షిత్ మాట్లాడుతూ...కాళేశ్వరం ప్రాజెక్టు కిందనే ఈ పనులను చేసే విధంగా సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు చేస్తామని ఈకార్యక్రమంలో రైతులు నక్కల అంజయ్య యాదవ్,నక్కల ముత్యాలు,యాదవ్,అల్లం ఊదరి మల్లేష్,అల్లం అంజయ్య,కుచ్చుల సుధాకర్,గుండబోయిన నరసింహ,కుచ్చుల సత్తయ్య యాదవ్,ఉదరి నరసింహ,కుచ్చుల శీను,శ్రీశైలం,కట్ల శివయ్య,బాల మల్లేష్,మహేష్,ఊదరి లక్ష్మయ్య,యాదగిరి,బసవయ్య,పార్వతి మల్లేశం తదితరులు రైతులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక సమావేశం



### - యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న బీర్ల అయిలయ్య
### - ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 02(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి పార్టీ అధిష్టానం నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో మంగళవారం రోజు జరిగిన టీపీసీసీ కార్యనిర్వాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నుతంగా నియమకమైన డీసీసీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా పార్టీ సంస్థాగత నిర్మాణం,స్థానిక సంస్థల ఎలక్షన్స్ పై చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నటరాజన్ మీనాక్షి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు,కష్టపడి పని చేసి ఫలితం ఆశించకుండా ఉంటేనే తగిన గుర్తింపు వస్తుందని నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాటుపడుతున్నారని తెలిపారు.

# ఎక్స్‌గ్రేషియా అందజేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా(రంగంపేట)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 2..నిజం చెపుతాం న్యూస్..రంగంపేట మండలం వెంకటాపురంలో ముకుందవరం గ్రామానికి చెందిన కురుకూరి గంగరావు ఇటీవల ఉపాధి హామీ పని చేస్తూ మరణించారు.ఈ నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులకు 50,000 ఎక్స్‌గ్రేషియా ను మంగళవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేసారు.ఎమ్మెల్యే నల్లమిల్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం కూటమి నాయకులు,వెంకటాపురం, ముకుందవరం గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐ హెచ్ ఆర్ సి ఐ భువనగిరి జిల్లా శాఖ అధ్యక్షుడిగా కుకటపు చంద్రశేఖర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 02(నిజం చెపుతాం)ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా భువనగిరి జిల్లా శాఖ అధ్యక్షుడిగా భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకుడు కుకటపు చంద్రశేఖర్ గుప్తాను నియమించి హైదరాబాదులోని జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు కటకం శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్,తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఉత్తమ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రము మరియు ఐడి కార్డు అందజేశారు. భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీగా బిజ్జాల శ్రీనివాస్ కూడా నియామక పత్రము అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన భువనగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ...నేను ఎల్లవేళలా సంస్థకు చెడు పేరు రాకుండా మంచి మార్గంలో పనిచేస్తానని అదే కాకుండా ప్రజాసేవకు అంకితమై తన వంతు కృషిచేసి ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా అక్కడ మేము ఉంటామని భువనగిరి జిల్లాలో ఐ హెచ్ ఆర్ సి ఐ సంస్థకు మేలు చేస్తానని నా నియామకానికి సహకరించిన ఐ హెచ్ ఆర్ సి ఐ అగ్ర నాయకులు కటకం శ్రీనివాస్,కల్వ వీరేందర్, సరాఫ్ రజనీష్,సరాఫ్ తులసి గుప్తా,వాడకట్టు శ్రీకాంత్ గుప్తా,అయిత భాస్కర్,సామ శ్రీధర్ గార్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.హెచ్.ఆర్.సి.ఐకి సంబంధించిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కులగణన కేటగిరి విషయంలో గుజరాత్ హైకోర్టు చారిత్రాత్మక నిర్ణయం

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో ):కేంద్ర ప్రభుత్వం, ఎన్ని చట్టాలు చేపట్టిన, బీద, బడుగు,, బలహీన వర్గాల విషయంలో కొన్ని రాష్ట్రం లను చిన్న చూపు చూడడంతో, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగం, అలానే అన్నీ చదువుల్లోనూ రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేసినట్టు ప్రకటించి, రిజర్వేషన్లు పూర్తిగా తొలగించిన తొలి రాష్ట్రంగా గుజరాత్ దేశంలో అవతరించిందని ఒక పిటిషన్ దారు విషయంలో గుజరాత్ హకోర్ట్ పేర్కొంది.ఈ విషయం పై ఇప్పుడు గుజరాత్‌లో రాబోయే 25 ఏళు ..ఏళ్లపాటు కొన్ని మార్గ దర్శక సూత్రాలు వెల్లడించింది.క్రింది పలు విషయాల పై1. రైల్వేలో ప్రయాణం..2. బస్సుల్లో ప్రయాణం..3. సినిమా..4. హోటల్ బుకింగ్..5. అధ్యయనాలలో..6. ప్రభుత్వ ఉద్యోగంలో..7. ప్రచారంలోమొదలైన వాటిలో రిజర్వేషన్లు తదుపరి 25 సంవత్సరాల వరకు వర్తించవని పేర్కొంది. గుజరాత్ హైకోర్టు చారిత్రాత్మక నిర్ణయం ఇప్పుడు (జనరల్), కేటగిరీలో ఉద్యోగం లేదా (ఓబిసి – ఎస్.సి–ఎస్.టి )కళాశాలలో దరఖాస్తు చేయలేరు... వారు వారి స్వంత వర్గంలో దరఖాస్తు చేసుకుంటారని అర్థం.మంగళవారం గుజరాత్ హైకోర్టు తీర్పు వచ్చింది మరియు రిజర్వ్‌డ్ కేటగిరీ ప్రజలు మెరిట్‌లో ఎంత ఉన్నత ర్యాంక్‌లో ఉన్నా వారి తరగతిలో మాత్రమే రిజర్వేషన్లు పొందాలని నిర్ణయించారు. ఎవరైనా కుల ధృవీకరణ పత్రం ఇస్తే, అతను రిజర్వ్‌డ్ ప్రాంతంలో మాత్రమే చోటు పొందుతాడు, మరియు అతను అన్‌రిజర్వ్‌డ్ కోటాలో చోటు సంపాదించలేడు. గుజరాత్ రాజ్‌పుత్ సొసైటీ రోస్టర్ విధానంలో దావా వేసింది. వారు విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు.

# యండపల్లి హై స్కూల్ హెచ్.ఎం సురేష్ భూషణం, ఇంగ్లీష్ టీచర్ శ్రీను బాబును తక్షణమే సస్పెండ్ చేయాలి

### - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో విద్యాలయాల్లో కుల వివక్షత.
### - పి.డి.ఎస్.యు(విజృంభన) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్

పిఠాపురం కాంసెన్సీ నిజం రిపోర్టర్ డిసెంబర్ 2 పిఠాపురం నియోజకవర్గం, యు కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామంలో హై స్కూల్ లో జరిగిన సంఘటనపై పిడిఎస్యు (వి) రాష్ట్ర కమిటీ స్పందిస్తూ విద్యాలయాల్లో కుల వివక్షతను తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి నేతృత్వం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో కులవక్షత విపరీతంగా పెరిగిపోయిందని, దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాను విమర్శించారు. ఈ దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దవలసిన విద్యాలయాల్లో నే కుల వివక్షత ఉండడం, అందులో విద్యార్థులకు దిశ ,నిర్దేశం చేయవలసిన ఉపాధ్యాయులే కులం పేరుతో దూషించడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగం అమలు చేయవలసిన ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులై ఉండి రాజ్యాంగంలో ఉండే చట్టాలను ఉల్లంఘించడం గర్హనీయమన్నారు. ఈ సంఘటనపై జిల్లా ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకుని, విచారణ చేపట్టి విద్యార్థుల మనోభావాల్ని దెబ్బతీసి, కులం పేరుతో దూషించి, హేళన చేసి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభ కు గురిచేసిన ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, హెచ్ఎం సురేష్ భూషణం, ఇంగ్లీష్ టీచర్ శ్రీను బాబును తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు (విజృంభన) ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# కాకినాడ నగరంలో సేవల మెరుగుదలకు కఠిన ఆదేశాలు

### - ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి):కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది కఠినంగా పనిచేయాలంటూ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. మగళవారం సాయంత్రం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన వివిధ అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.నగరంలో ఉన్న అనధికారిక నీటి కనెక్షన్లను ఈ నెల 10వ తేదీ లోపు తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. గడువు తీరిన తర్వాత కూడా రెగ్యులరైజేషన్ చేయని కనెక్షన్లకు నీటి సరఫరా నిలిపివేయాలన్నారు. ఈ చర్యల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అలాగేప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ కలెక్షన్‌ను వేగవంతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పన్నులు వసూలు చేయాలని, అదేవిధంగా పట్టణంలో ఉన్న ఖాళీ భూములను గుర్తించి సంబంధిత పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.అంతేకాకుండా ప్రజల నుండి వచ్చే %ూ+=ూ% ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించి, సమస్యల పరిష్కారాన్ని స్వయంగా ప్రత్యక్షంగా తనిఖీ చేసి నివేదికలను ఉన్నతాధికారులకు అందించాలన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పురమిత్ర యాప్ మరియు సేవలను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును సమయానుకూలంగా పరిష్కరించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.సేవల నాణ్యత పెంపు, పన్నుల వసూళ్ల బలోపేతం మరియు ప్రజా సౌకర్యాల మెరుగుదలే తమ లక్ష్యమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సమావేశంలో స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పలువురు విభాగాధిపతులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి

కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి): ది వ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ అన్నారు. మంగళవారం కాకినాడ పి ఆర్ కాలేజీ లో రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ సి డబ్ల్యూ ఎస్ ఐ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు . దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడల్లో రాణించాలని అన్నారు. .దివ్యాంగ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు.బిజెపి పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న ,జిల్లా సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ గిరిప్రసాద్ మాట్లాడారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని,వారికి కావాల్సిన శిక్షణ కూడా ఇప్పిస్తామని చెప్పారు. అనంతరం జాతియస్దాయి క్రీడ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.దివ్యాంగులు ప్రతిరోజు ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు శారీరక సామర్థ్యం ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఎంఇఓ1 కాకినాడ అర్బన్ టి సుబ్బారావు, ఎంఇఓ2 కాకినాడ అర్బన్ సిహెచ్ రవి, కోరమాండల్ సిఎస్ఆర్ ఏజీఎం వంశీకృష్ణ, గిరి ప్రసాద్, దుర్గా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ వంకాయల రాజకుమార్ స్వాతి, పాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన బిజెపి నేత గట్టి సత్యనారాయణ





కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి) కాకినాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను బిజెపి రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ సందర్శించారు.. మంగళవారం కళాశాలకు విచ్చేసిన ఆయనకు ప్రిన్సిపాల్ కే.సుజాత సహా ఇతర అధ్యాపక బృందం ఘనంగా స్వాగతం పలికి శ్రీకృష్ణుని ప్రతిమను బహుకరించారు. సివిల్, ఫార్మసీ విభాగాల విద్యార్థులకు అవసరమైన బోధనా పరికరాలు, యుపిఎస్ ల కొరత ఉన్న విషయం ఇప్పటికే కళాశాల అధ్యాపకులు సత్యనారాయణ దృష్టి తీసుకురావడంతో ఆయన వాటిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. సుమారు రు. 35 వేల రూపాయిల విలువైన పరికరాలను కొనుగోలు చేస్తే ఆ సొమ్మును అందిస్తానని వెల్లడించారు. తన సతీమణి పుప్పాల రాంజీ కళాశాల పూర్వ విద్యార్థిని కావడంతో ఆమె చేతుల మీదుగా ఈ సహకారాన్ని అందిస్తున్నట్టు పేర్కొన్నారు.. సత్యనారాయణ సీనియర్ స్ట్రక్చరల్ ఇంజనీర్ కావడంతో కళాశాల భవనం స్లాబ్ లీక్ అవుతున్నట్టు అధ్యాపకులు వివరించారు. కళాశాల భవనాన్ని పూర్తిగా పరిశీలించిన ఆయన స్లాబ్ ను గ్రౌటింగ్ చేసి అపాక్సీ, రెయిన్ గార్డ్ ద్వారా మరమ్మత్తులు చేయవచ్చని సూచించారు. అవసరం అయితే ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.. 2016 లో ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో సుమారు రూ.48 లక్షలతో మరమ్మత్తులు చేయించామని, తనతో పాటు మరికొందరు మిత్రులు కలసి ఆ మరమ్మత్తులకు సుమారు 4 లక్షల రూపాయలు సమకూర్చినట్టు గుర్తు చేశారు. అనంతరం ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ఏర్పాటై శత వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో హిందుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా బిజెపి శ్రేణులు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ కళాశాల అధ్యాపకులకు వివరించారు.. శతవసంతాల సంచిక, జ్ఞాపిక ను వారికి అందచేశారు.. హిందుత్వం అంటే భారతీయత, దేశ సంస్కృతి, ప్రాంత యొక్క భౌగోళిక గుర్తింపు అని పేర్కొన్నారు.. హిందుత్వం అంటే ఒక మతం అనే ప్రచారం లో ఏ మాత్రం నిజం లేదన్నారు.. ప్రకృతిని ప్రేమిస్తూ పూజించడమే హిందుత్వం అని స్పష్టం చేశారు.. ఇప్పటికే కాకినాడ నగరం లోని ప్రముఖులు డాక్టర్ డి శేషగిరిరావు, న్యాయవాదులు మర్ల నరసింహారావు, జివి కృష్ణప్రకాష్, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్వీవి సత్యనారాయణ సహా మరికొందరని కలిసినట్టు వెల్లడించారు. డిసెంబర్ నెలలో నిర్వహించనున్న ఆర్ఎస్ఎస్ శత వసంతాల ప్రాంతీయ సమ్మేళనాలలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని సత్యనారాయణ ఆహ్వానించారు.. కార్యక్రమం లో ప్రభుత్వ పాలిటెక్నిక్ సివిల్ ఇంజనీర్ విభాగాధిపతి బి. రమేష్ బాబు, సాధారణ విభాగాధిపతి పి. బాలనాగవేణి, ఫార్మసీ విభాగాధిపతి ఉషశ్రీ, సివిల్, ఫార్మసీ అధ్యాపకులు ఎం. వెంకటేశ్వరరావు, పి. శుభారాణి పాల్గొన్నారు.

# ఏపీలో సంచలనంగా మారిన ఐఏఎస్ అధికారి కూతురి ఆత్మహత్య

**- ఇన్స్టాగ్రామ్లో పరిచయమైన రాజేష్ నాయుడుతో ప్రేమ పెళ్లి...**

**- రెండు నెలల నుండి పుట్టింట్లో ఉంటున్న యువతి...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కాకినాడ జిల్లా :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్తింటి వేధింపుల విషయంలో జరిగిన ఒక సంఘటన నిజం పత్రిక "స్పెషల్ బ్యూరో"ద్రుష్టికి వచ్చింది.అత్తింటి వేధింపులు కారణమని ఒక "ఐఏఎస్" యువతి తండ్రి ఆరోపణలు చేస్తున్నారని, ప్రేమ వివాహం ఇష్టం లేక యువతి తండ్రే హత్య చేశాడని భర్త ఆరోపణలు వెళువేత్తు తున్న నేపథ్యంలో అసలుగాతప్పు ఎవరిలో ఉన్నది అన్న వాస్తవం తెలియాల్సి ఉంది. వివరాలలోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లిలోని నవోదయ కాలనీలో నివాసం ఉంటూ, ఇన్స్టాగ్రామ్లో పరిచయమైన రాజేష్ నాయుడు అనే వ్యక్తిని 8 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని,ఏపీ ఎస్సీ కార్పొరేషన్ సెక్రటరీ చిన్న రాముడు కూతురు మాధురి సాహితి బాయి(27) అనే యువతిని,రెండు నెలల క్రితం భార్య భర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తన కూతురిని తిరిగి ఇంటికి తీసుకువచ్చిన సదరు ఐఏఎస్ అధికారి రాముడు తెలిపారు.ఈ క్రమంలో సాహితి బాయి నిన్న ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, రాజేష్ నాయుడు వేధింపుల కారణంగా మనస్తాపంతో తన కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆవేదన చిన్న రాముడు వ్యక్తం చేశారు.మరోవైపు తన భార్య ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, ఆమె గర్భవతిగా ఉందని, ఆమె తల్లిదండ్రులు ఆమెని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని రాజేష్ నాయుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని కూతురు మీద ఉన్న ప్రేమతో ఆయన పేర్కొన్నున్నారని ఆయన భర్త అభిప్రాయపడ్డారు..తన భార్య మృతదేహం తనకు అప్పగిస్తే తానే అంత్యక్రియలు చేసుకుంటానని తన అల్లుడు చెప్పినా, తప్పుడుగా మాట్లాడి, తప్పుచేసిన వారిని ఎవరిని ఉపేక్షించేదిలేదని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని నంద్యాల ఎస్పీకి వినతి పత్రం అందజేశానని రాజేష్ నాయుడు తెలిపారు.

# ఆరోగ్య సిబ్బంది లేక గత రాత్రి రోగి మృతి



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా, గొల్లప్రోలు:కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిబ్బంది అందుబాటులో లేక గత రాత్రి ఒక రోగి మృతి చెందారు. నైట్ పిహెచ్ సి సిబ్బంది లేక వైద్యమందకే మృతి చెందాడని ఆరోపిస్తున్న నేపథ్యంలో ప్రజలు పి.ఎచ్.సి సిబ్బంది నిద్రమత్తులో జోగుతున్నారా అని విమర్శలు చేస్తున్నారు.గత నెల రోజులుగా పిహెచ్ సీ లో నైట్ సిబ్బంది ఉండక, వైద్యానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెపుతున్నారు.స్థానిక పిఎచ్.సి లో




ఆరోగ్య వైద్య సిబ్బంది అందుబాటులో లేక,ఒక వ్యక్తి మృతికి కారణం అయ్యారని స్థానికులు తెలిపారు. చేబ్రోలు గ్రామ పిఎచ్.సి విషయంలో సంభందించిన ఉన్నత అధికారులు స్పందించి స్థానిక ప్రజల ఆరోగ్యం విషయంలో చేదోడు అందించాలని స్థానిక ప్రజలు కోరుకొంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కొండేటి

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) పి. గన్నవరం:ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలలో భాగంగా, కొందరు నేతలు తమ పార్టీలపై ఉన్న అభిప్రాయాలు మార్చు కొంటున్నారని విశ్వాసనీయ సమాచారం. దీనికి కొందరు నేతలు స్వయంగా తమ అభిప్రాయం తెలియ పరచడానికి సంకొచం తెలియపరచ నప్పటికీ, ఉమ్మడి కూటమి కూటమి అభివృద్ధి దిశగా కాంక్షిస్తున్నారన్నది వాస్తవం. ప్రస్తుత రాజకీయ పరిణామల విషయంలో పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు (మాజీ ఎమ్మెల్యే) తమ నియోజకవర్గ కార్యకర్తల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీకి 'రాజీనామా' చెయ్యనున్నట్లు తెలియవచ్చింది. ఏ పార్టీలో చేరబోతున్నది అనేది తమ పార్టీ నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, త్వరలోనే తన నిర్ణయం వెల్లడిస్తానని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు రాజీనామా చేశానని తెలిపారు. తన రాజీనామాను ఆమోదించలని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు లేక రూపంలో అందించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తను ఏ పార్టీలో చేరబోతున్నాం అనేది త్వరలోనే నియోజకవర్గం ప్రజలను సంప్రదించి, తను ఏ పార్టీ లో చేరబోతుంది పత్రిక, మీడియా ముఖంగా వెల్లడిస్తానని ఆయన వివరించారు.



# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను పండుగ వాతావరణంలో నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



బాపట్ల ( నిజం చెపుతాం )మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లను విద్యాశాఖ అధికారులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మెగా పీటీఎంపై విద్యాశాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈనెల 5వ తేదీన మెగా పీటీఎం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 1,405 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే కార్డులను ప్రింటింగ్ చేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, పోలీస్, వైద్య శాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులిద్దరూ హాజరు కావాలన్నారు. ఎవరెవరు ఏ ప్రాంతంలో హాజరవుతున్నారో జిల్లా కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ బడిలో మౌలిక సదుపాయాల కల్పన, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన విద్యా బోధన, మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాలపై పీటీఎం కార్యక్రమంలో అవగాహన కల్పించాలన్నారు.నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ఉద్దేశమన్నారు. సంక్షేమశాఖల అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డి ఈ ఓ పురుషోత్తం, డి ఆర్ డి ఏ పీడీ లవన్న, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, జిల్లా మండల స్థాయి అధికారులు, కళాశాలల ప్రధానాచార్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకానికి పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలి..

**- ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు**



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై జరిగిన ప్రత్యేకమైన గ్రామ సభలో పాల్గొని, ఉపాధి హామీ పథకం కింద రాబోవు ఆర్థిక సంవత్సరం 2026–2027 లకు పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలి అని ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. గ్రామ సభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు మరియు విధివిధానాల గురించి ఎ పి ఓ శ్యాం వివరించి, గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ మరియు రైతుల సహకారంతో గుర్తించిన పనుల జాబితాను వివరించటంపై గ్రామస్తులతో పాటు ఎంపీటీసీ తాండ్ర సంతృప్తిని వ్యక్త పరిచారు. ఎంపీటీసీ తాండ్ర మరియు ఎంపిడిఓ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పని పథకం యొక్క జాబ్ కార్డు లను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలి అని కోరారు. కొసమెరుపు... గ్రామ సభ నిర్వహణ పై ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కొంత అసహనాన్ని మరియు అసంతృప్తిని వ్యక్త పరిచారు. గ్రామ సభలు జరిగేటప్పుడు సరైన వసతులు కల్పించకుండా నామమాత్రంగా గ్రామ సభలు జరుపుతూ, అరకొర వసతులు కల్పించటం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎ పి ఓ శ్యాం, సెక్రెటరీ షాహిన్ సుల్తాన్ బేగం, టీడీపీ యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జ్ మునిపల్లి చిన్నా, జనసేన ఇంచార్జి గరిగంటి శ్రీనివాసరావు, సాయిని రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ షాలిని మొదలగువారు పాల్గొన్నారు.

# రామచంద్రపురం నియోజవర్గంలో వైసిపి పార్టీకి బిగ్ షాక్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్...జిల్లా బ్యూరో.. డిసెంబర్ 2...నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం నియోజవర్గంలో వైసీపీకి పెద్ద షాకే తగిలింది. సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సంస్కరణలు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు వ్యక్తిగతంగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న విధానానికి ఆకర్షితులై పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఇప్పటికే పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం కె గంగవరం గ్రామ సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ వెంకట్రావు, రామచంద్రపురం రూరల్ అన్నయ్య పేట గ్రామం నుంచి వైసీపీలో గత 15 సంవత్సరాలుగా కీలక పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు బొమ్మొత్తుల అబ్బాయి నాయుడుతో పాటు మరో 25 మంది ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ సారథ్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరినీ మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్య%శీ%లు సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నాయకులందరినీ కలుపుకొని, టిడిపి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ కార్పొరేషన్ ఆదాయం పెంపుపై చర్యలు






**- కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ, డిసెంబర్ 2 (నిజం ప్రతినిధి):కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు వెంటనే చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ %ఒ% కార్పొరేషన్ ప్రత్యేక అధికారి షణ్మోహన్ సగిలి తెలిపారు. శారదమ్మ గుడి సమీపంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో కలిసి వివిధ విభాగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే కాకినాడలో ఆదాయం తక్కువగా ఉండటం ఆందోళన కలిగించిందని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కుళాయిల పన్ను బకాయిలు అధికంగా ఉండటంతో డిసెంబర్ 10 వరకు చెల్లింపులకు గడువు ఇవ్వగా, 11వ తేదీ నుండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్ రుసుముల్లో స్వల్ప పెంపు ప్రతిపాదనను అమలు చేయాలని సూచించారు.పార్కులు, ఉద్యానవనాలు, ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధిపై కూడా సమావేశంలో చర్చించారు. ఫుడ్ కోర్టులు, ఎగ్జిబిషన్ ప్రాంగణాలు, నెట్ క్రికెట్, గో కార్టింగ్ ట్రాక్‌లు, ఎమ్యూజ్‌మెంట్ రైడ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు వినోదం%–% కార్పొరేషన్‌కు ఆదాయం రెండూ పెరుగుతాయి అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సంక్రాంతి సందర్భంగా జనవరిలో కాకినాడ నగరంలో బోట్ల పోటీల నిర్వహణ ప్రతిపాదనను కూడా పరిశీలించారు.పార్కులను ప్రైవేటీకరణ చేయడం లేదని, టెండర్ విధానంలో అభివృద్ధికి ముందుకు వచ్చే సంస్థలకు మాత్రమే నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, డిసిపి కృష్ణారావు, అకౌంటెంట్ రామశాస్త్రి, టిపిఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 51వ యూనిట్ చైర్మన్ గా ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)వల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 2.. నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా మంగళవారం రామచంద్రపురం మండలం తోటపేటకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబంధించిన ప్రతిపాదనను సుబ్బారెడ్డికి జి. వి. రావు వివరించారు. హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్దంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. "ఆకలి లేని సమాజం" మన వంతు ప్రయత్నం అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుండి విశేష స్పందన వస్తుందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి రావు ధన్యవాదాలు తెలియజేశారు.

## అనపర్తి "ప్రజా ధర్బారులో ప్రజల సమస్యల వెల్లువ



**- ప్రతి ఒక్కరి నుండి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి అర్జీలు స్వీకరణ...**

**- పరిష్కారం దిశగా సంబంధించిన అధికారులకు ఆదేశం...**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) అనపర్తి :కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్" కార్యక్రమంను అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేపట్టారు. నియోజకవర్గ ప్రజల నుండి పలు సమస్యలపై అర్జీలు ఆయన స్వయంగా స్వీకరించి, ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారం దిశగా ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించడం జరిగిందని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వ్యవధిలో దాదాపుగా 75 పిర్యాదులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయా సమస్యలలో కొన్ని పరిష్కారం దిశగా సంబంధించిన అధికారులకు ఆదేశించడం జరిగిందని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం విషయంలో జరిగిన కొన్ని సమస్యల విషయాలలో కఠిన నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు.అనపర్తి జిబిఆర్ కాలేజ్ యాజమాన్యానికి ఆర్%ఓబి మరియు పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన భూమి ఆక్రమణ గురిమైందని అధికారులు నాలుగు నెలలుగా నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. యాజమాన్యం అధికారులకు ఏదో ఒక సాకు చెబుతూ నాలుగు నెలలుగా వ్యవధి అడుగుతూ వచ్చారని, అధికారులు కూడా వ్యవధి ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు.ఇప్పుడు ఈ ప్రజా దర్బార్ లో పిర్యాదు అందడంతో ఈ విషయాన్ని ఆర్డీవో గారి దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని వివరించారు. అనపర్తి గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఐ.ఎల్.టి.డి వరకు ఉన్న రోడ్ ఆక్రమణకు గురైందని పిర్యాదు వచ్చిందని దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గత వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ లో ఏ విధంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఈ రోజుకు వాటిని ప్రభుత్వ పరం చేయడం కోసం ఎందుకు సందేహిస్తున్నారని, ఈ విషయంపై సమాధానం చెప్పాల్సిన అవసరం మాజీ శాసనసభ్యులకు ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యారంగం, వైద్యరంగం ప్రైవేటీకరణ కాకూడదని,ఈ మధ్యకాలంలో వారు ఊక దంపుడు ఉపన్యాసం ఇవ్వటం జరుగుతుందని,విద్యారంగం, ప్రైవేటీకరణ కాకూడదు అంటే ఎప్పుడో గోలుగూరి బాపిరాజు, శ్రీ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ప్రాంత రైతాంగం దగ్గర విరాళాలు వసూలు చేసి కాలేజీ నిర్మాణం చేస్తే, మొన్న వైయస్సార్ ప్రభుత్వ హయాంలో దానిని ప్రైవేటీకరణ ఎందుకు చేశారని, దానికి సమాధానం సూర్యనారాయణ రెడ్డి గారు చెప్పాలని.. ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రశ్నించారు. వైద్యరంగం ప్రైవేట్ పరం కాకూడదని అన్నప్పుడు, మీరు ప్రైవేట్ వైద్యుల...!లేక ప్రభుత్వ వైద్యుల...!మీ కుమారుడు ప్రభుత్వ వైద్యుల...!లేక ప్రైవేటు వైద్యుడా...!అంటూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని ఏద్దేవా చేశారు. ప్రైవేట్ రంగంలో వైద్యం చేసుకుంటూ కోట్ల - కోట్లకు అర్జిస్తున్నారని, మిగిలిన చోట్ల మాత్రం వైద్యరంగం,విద్యారంగం ప్రైవేటుపరం కాకూడదని నీతి వాక్యాలు చెబుతున్నారా అంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రశ్నల వర్షం మాజీ ఎమ్మెల్యే సత్తి పై కురిపించారు.ఈ రెండిటికీ వ్యత్యాసానికి సమాధానం చెప్పగలరా అని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, నాలుగు మండలాల కూటమి నాయకులు, నాలుగు మండలాలకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖాదీ మహోత్సవ్‌లో 42 శాతం పెరిగిన అమ్మకాలు




లక్నో: ఈ ఏడాది లక్నోలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన 10 రోజుల ఖాదీ మహోత్సవంలో అమ్మకాలు రూ.3.20 కోట్లుగా నమోదయ్యాయి. ఖాదీ మహోత్సవ్-2025 లక్నోలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఫ్రమ్ ట్రెడ్స్ టు హెరిటేజ్ అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమం మొత్తం రూ.3.20 కోట్ల టర్నోవర్‌ను సృష్టించింది. ఇది గత సంవత్సరం జరిగిన రూ.2.25 కోట్ల అమ్మకాల కంటే దాదాపు 42 శాతం ఎక్కువని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈ మహోత్సవ్ లో ఖాదీ దుస్తులు, మూలికా ఉత్పత్తులు, జనపనార హస్తకళలు, బంకమట్టి కళ ఈసారి కస్టమర్ల అగ్ర ఎంపికలు జరిగింది.ఈ ఉత్సవంలో మొత్తం 160 మంది వ్యవస్థాపకులు పాల్గొన్నారు, వారిలో 32 ఖాదీ సంస్థలు, 120 గ్రామీణ పరిశ్రమలు, ఎనిమిది క్లే ఆర్ట్ స్టాళ్లు ఉన్నాయి. లక్నో, ముజఫర్‌నగర్, బారాబంకి, గోరఖ్‌పూర్‌తో సహా వివిధ జిల్లాల నుండి వచ్చిన చేతివృత్తులవారు ఈ ఏడాది రద్దీ పెరగడమే కాకుండా, షాపింగ్ పట్ల ఉత్సాహం గతంలో కంటే పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. స్వరాజ్య ఆశ్రమానికి చెందిన ప్రేమ్ కుమార్, గ్రామ సేవా సంస్థాన్ కు చెందిన సతేంద్ర కుమార్, ముజఫర్ నగర్ కు చెందిన అబ్బాస్ అన్సారీ, జ్యూట్ ఆర్టిసాన్స్ కు చెందిన అంజలి సింగ్, బారాబంకికి చెందిన ప్రేమ్ చంద్, రాయల్ హనీకి చెందిన నితిన్ సింగ్ ఈ సంవత్సరం యువ కస్టమర్ల ఉనికి ప్రత్యేకంగా గుర్తించదగినదని, అమ్మకాలకు కొత్త కోణాన్ని ఇచ్చిందని. ముగింపు కార్యక్రమంలో ఖాదీ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శిశిర్ మాట్లాడుతూ... ఖాదీ ఇకపై కేవలం దుస్తుల ఎంపిక మాత్రమే కాదని, సాంస్కృతిక వారసత్వం, ఆధునిక వినియోగదారులకు ఒక సాధారణ గుర్తింపుగా మారిందన్నారు.

# ఏఐని ఎందుకు వాడట్లేదు.. ఆర్బీఐకి సుప్రీం ప్రశ్న




న్యూఢిల్లీ: డిజిటల్ అరెస్టులపై దేశమంతా ఒకే తరహా దర్యాప్తు ఉండాలని, డిజిటల్ అరెస్టులకు సంబంధించిన కేసుల సంఖ్య పెరుగుతుండటంపై సుప్రీంకోర్టు సోమవారం ఆందోళన వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా ఈ కేసులను ఇప్పుడు సీబీఐ దర్యాప్తు చేస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా డిజిటల్ అరెస్టులకు సంబంధించిన కేసుల సంఖ్య వేగంగా పెరిగిందని, చాలా ఆందోళనకరమైనదని కోర్టు తెలిపింది. అవినీతి నిరోధక చట్టం (%బాజా%) కింద లింక్డ్ బ్యాంక్ ఖాతాలు తెరిచినప్పుడు బ్యాంకర్ల పాత్రపై దర్యాప్తు చేయడానికి సీబీఐకి స్వేచ్ఛ ఇవ్వబడిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ వెల్లడించారు. డిజిటల్ అరెస్టుల పెరుగుతున్న సంఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన కేసులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=బి×%)ను ఒక పార్టీగా చేరుస్తూ సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. ఈ విషయంలో కోర్టుకు సహాయం చేయాలని సుప్రీంకోర్టు ఆర్బీఐని కోరింది. అటువంటి ఖాతాలను గుర్తించడానికి, అటువంటి నేరాల ద్వారా వచ్చే ఆదాయాన్ని స్తంభింపజేయడానికి ఏఐ- ఆధారిత మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలను ఎందుకు వాడట్లేదని కోర్టు ఆర్బీఐని ప్రశ్నించింది.ఐటీ ఇంటర్మీడియరీ రూల్స్ 2021 ప్రకారం, ఈ విషయంలో అన్ని విభాగ అధికారులు సీబీఐకి పూర్తి సహాయం అందిస్తారని కోర్టు పేర్కొంది. ఈ కేసు దర్యాప్తులో సీబీఐతో ఇంకా సహకరించని రాష్ట్రాలు వెంటనే సహకరించాలని, తద్వారా దర్యాప్తు పెద్ద ఎత్తున నిర్వహించవచ్చని కోర్టు ఆదేశించింది. అవసరమైతే సీబీఐ ఇంటర్‌పోల్ సహాయం తీసుకుంటుందని, సిమ్ కార్డు దుర్వినియోగదారులను నిశితంగా పరిశీలించాలని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లకు సుప్రీంకోర్టు సూచించింది.

# మానవీయ పునర్వికాసమే దేశభక్తి

దేశమంటే మట్టి కాదనీ దేశమంటే మనుషులేనని గొప్ప సత్యాన్ని తెలుగువారికి తెలియజెప్పిన మహా వైతాళికుడు గురజాడ అప్పారావు 110వ వర్ధంతి ఆయన మహత్తర జీవితాన్ని, ఆశయాలనూ మరోసారి మన ముందు నిలుపుతున్నది. బ్రిటీష్ పాలనలో మెకాలే మనపై రుద్దిన వలసవాద వారసత్వం నుంచి బయటికి రావాలని ఈ మధ్య ప్రధాని మోదీ పార్లమెంటులో పిలుపునిచ్చారు. దానికి రెండు రోజుల ముందు అదే మోదీ గారే అయోధ్యలో రామమందిరంపై కాషాయధ్వజం ఎగరేస్తూ రామధర్మం పునఃప్రతిష్ఠించాలనీ ప్రవచించారు-మెకాలేకు విరుగుడు భారతీయులు సర్వతోముఖాభివృద్ధికి సాగిపోవడం తప్ప మనుధర్మం పునరుద్ధరణ కాదు. చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్థులందరు నడవాలనీ, అన్నదమ్ములౌ మతములన్నియు మెలగాలని గురజాడ వారసత్వం మనకు చెబుతుంది.1862లో పుట్టి 1915లో మరణించిన గురజాడ అప్పారావు షష్టిపూర్తి అయినా చేసుకోలేదుగాని జాతికి అందించిన స్ఫూర్తి మాత్రం చిరస్మరణీయమైనది. మలిన వృత్తులు మాలవారని/ కులము నేర్పిన బలియురొకర దే/ శమును/ కొందరు/ వెలికి తోసిరి/ /కులము లేదట ఒక్క వేటున / పసరములు హింసించు వారికి/ కులము కలదట నరుల ద్రేచెదే/ క్రూర కర్ములకున్/ మలిన దేహాలు మాలలనుచును/ మలిన చిత్తుల కధిక కులముల/ నెలవొసంగిన వర్ణ ధర్మము/ ధర్మంబె!/ మంచి చెడ్డలు మనుజులందున/ యెంచి చూడగ రెండె కులములు/ మంచి యన్నది మాలయైతే/ మాల నే నగుదున్ అని ప్రకటించాడు. దళితులపై అత్యాచారాలు నిరంతర సమస్యగా వున్న దేశంలో-నూట పదిహేడేళ్ల కిందట ఇలాంటి మాటలనడానికి ఎంత సాహసం కావాలి? అందుకే ఆయన ఎప్పుడూ గుర్తుకు వస్తారు. పదేళ్ల కిందట నరేంద్ర మోదీ అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో మట్టి తీసుకువచ్చిన సందర్భంలో 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ పంక్తులు అందరూ తలుచుకున్నారంటే ఆయన ముద్ర ఎంత సజీవంగా వుందో తెలుస్తుంది. విశ్వగురువు వంటి పెద్ద పెద్ద కితాబులు విన్నప్పడల్లా వట్టిమాటలు కట్టిపెట్టోయ్ గట్టి మేల్ తలపెట్టవోయ్ అనే చురక తగులుతుంది. అభినవ అగ్నిహోత్రావధాన్లను, గ్లోబల్ గిరీశాలను కట్టడి చేయాలంటే మందగించక ముందుకడుగు వేయాల్సిందే తప్ప వినాయకుడిలో ప్లాస్టిక్ సర్జరీని చూసే వెనక చూపు పనికి రాదంటుంది. వలస భావజాలం నుంచి బయటికి రావడమంటే నూతన చైతన్యంతో ముందుకు పోవడం తప్ప వలస పాలన కన్నా ముందున్న సనాతనత్వం కేసి పరుగులు పెట్టడం కాదనీ%ా%'వెనక చూపిన కార్యం లేదని, మందగించక ముందుకడుగేయాలని' పిలుస్తున్నది. మతాల వారీ మంటలు పెట్టే కటిక శక్తుల కుట్రలు వమ్ము చేస్తూ చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్థులందరు నడవ వలెనోరు అంటుంది. మంచి గతమున కొంచెమేనోయ్ అన్న మాట గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్ అన్న మహాభారత భావనకు పూర్తి విరుద్ధమైన యుగ సందేశం. గురజాడ భావాలకు, సంస్కరణలకు ఇప్పుడు గతం కన్నా ప్రాధాన్యత పెరిగిందంటే అందుకు దేశంలో వచ్చిన రాజకీయ సామాజిక దుష్పరిణామాలు ప్రధాన కారణం. ప్రపంచీకరణలో భాగంగా మత మార్కెట్ తత్వాలు విజృంభించిన నేపథ్యం ఇందుకు ప్రధాన భూమిక. ఎప్పుడో తిరస్కరించిన చాందసాలు, మూఢ విశ్వాసాలు కొత్తగా ఊపిరి పోసుకుంటున్నాయి. 'అన్నీ వేదాల్లో వున్నాయష' అనే అగ్నిహోత్రావధాన్లు కంప్యూటర్ల లోంచే పుట్టుకొస్తున్నారు.జాతీయోద్యమంలోనూ ఒక భాగం పునరుద్ధరణ వాదం వైపు చూస్తున్న తరుణంలో దాన్నుంచి విడగొట్టుకున్న ఆధునికత ఇది. గురజాడ ఎలాంటి శషభిషలు లేకుండా చాందసాన్ని తిరస్కరించాడు. వ్యావహారిక భాషా వాదంలో ఆయన సూటిగానే బ్రాహ్మణీయ భావజాలాన్ని ఛేదించవలసిన అవసరం చెప్పాడు. ఆ వాదానికి అంతటి వ్యతిరేకత తెలిపిన వారంతా మౌలికంగా సనాతన భావజాలం నుంచి బయటపడని వారే. ఎందుకంటే మొదట్లో వ్యవహార భాషను ఆమోదించిన కందుకూరి వీరేశలింగం, తాపీ ధర్మారావు వంటి వారు ఉత్తరోత్తరా వ్యావహారిక భాషా వాదులైనారు. కాని కొందరు ఇప్పటికీ దాన్ని వదిలిపెట్టలేక పోతున్నారు. ప్రజా కవుల ప్రజా కళల మాట అటుంచి సినిమాల్లో కూడా ఆత్రేయ తదితరుల సులభశైలిని వదలిపెట్టి సంస్కృత పద గుంఫనం పునః ప్రవేశపెట్టడం, ఉద్వేగం తీసుకురావాలంటే సంస్కృత శ్లోకాలను ఆలపించడం చూస్తున్నదే. గురజాడ పేరిట పురస్కారాలను పురాణ ప్రవచనకర్తలకు ఇవ్వడం కూడా మనం చూశాం. చాందసత్వంపై పిడుగులు కురిపించిన 'కన్యాశుల్కం' నాటకాన్ని కేవలం హాస్యప్రధానంగా మార్చి, ఆయన అసహాస్యం కోసం సృష్టించిన గిరీశాన్నే నాయకుడిని కేసిన కుతంత్రం కూడా విస్మరించకూడదు. సనాతన ఆచారాల ప్రకారం గురు శిష్య పరంపరలు ఎలా వుండాలో...ఎవరు స్నానం ఎన్నిసార్లు చేయాలో, స్త్రీలు ఎలా అస్వతంత్రులుగా భయభక్తులతో మెలగాలో రోజూ ఏకరువు పెట్టే పెద్దమనుషులను విద్యార్థులకు సలహాదారులుగా నియమించడం కూడా చూస్తున్నాం. ఇలాంటి తరుణంలో తన కాలాన్ని మించిన దార్శనికతను ప్రదర్శించిన గురజాడ నిజమైన విజనరీ అని గుర్తించాల్సి వుంటుంది. నరుల చెమటను తడిసి మూలం ధనం పంటలు పండవలెనోరు అంటూ కార్మిక కర్షకుల శ్రమను చూశాడు గురజాడ. ఆటు కార్మికుల పనిగంటలు పెంచుతూ ఇటు రైతుల పంటలను కొల్లగొడుతూ కార్పోరేట్లకు కట్టబెట్టడం నేటి పాలకుల వ్యూహం. సంపదను శ్రమజీవులు సృష్టిస్తారు గానీ వట్టిమాటలతో కాదు, ఆ సంపదను మరెవరో దోపిడీకో కట్టబెడితే ప్రజలకు ఎలా లభిస్తుందని విశాఖ ఉక్కు ప్రశ్నిస్తున్నప్పుడు మనకు గురజాడే కనిపిస్తారు.వలస పాలన కాలంలో తెలుగు వికాసం కోసం, అందునా ప్రజల భాష కోసం పోరాడిన యోధులు గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి. ఇంగ్లీషు భాషలో వచ్చిన నూతన విజ్ఞానాన్ని ఆహ్వానిస్తూనే సామాన్య ప్రజలకు తెలిసే తెలుగు కావాలని కోరుకున్నారు. ఆ నాటి చాలా మంది పండితులకు సంస్కృతం తప్ప తెలుగు నుడికారం తెలియదు. కింది కులాలు చదువుకోరాదని శాసించిన ఫలితంగానే సంస్కృతంలో బోధన జరిగిందనీ, గ్రాంథికం నడిచిందనీ ఆయన స్పష్టం చేశాడు. కేవలం కొన్ని వర్గాలు మాత్రమే చదువుకునే రోజుల మొదట్లో సంస్కృతం వల్ల, తర్వాత ఇంగ్లీషు వల్ల విద్య అందరికీ అందకుండా పోయింది. కనుకనే ప్రజల భాషగా తెలుగును పెంపొందించుకోవలసిన అగత్యమేర్పడింది. నాటి నిజాం రాజ్యంలో ఈ రెంటికీ తోడు ఉర్దూ భాషాధిపత్యం. ఇవన్నీ ప్రభావం చూపించాయి. ఆనాటికి తెలుగువారికి ఒక మహానగరం లేనందువల్లనే సమగ్రమైన వ్యావహారిక భాష పెంపొందలేదని గురజాడ మద్రాసును ఉదాహరణగా తీసుకుని విశ్లేషించి చెప్పారు. ఇప్పుడు మనం విద్యలో మీడియంలో తెలుగును ఉపయోగించుకున్నామంటే గురజాడ గిడుగు పాత్ర కీలకమైంది. అది కూడా చాలా కాలం పట్టింది. 1960ల వరకూ విశ్వవిద్యాలయాలు కూడా వ్యవహారిక గ్రాంథిక భాషలో వుంటేనే పరిశోధనలు ఆమోదించేవి కావు. 1970లలో గాని తెలుగు మీడియంలో ఉన్నత స్థాయి బోధన రాలేదు. తర్వాత ఒకటి రెండు దశాబ్దాలు గడిచాయో లేదో ప్రపంచీకరణ దెబ్బతో పూర్తిగా ఇంగ్లీషు మీడియం కమ్మేసింది. ఇంగ్లీషు వద్దని ఎవరూ చెప్పరు గానీ మాతృభాషలో ప్రాథమిక విద్య నేర్పితే పసిపిల్లలకు తేలిగ్గా పట్టుపడుతుందనేది విద్యావేత్తలు, భాషావేత్తలు కూడా నిరూపించిన సత్యం. కనీసం రెండు మీడియంలు వుండాలి. అయితే గత, ప్రస్తుత ప్రభుత్వాలు అధికారంగానే తెలుగులో బోధనను అటకెక్కించాయి. ఇంగ్లీషు మీడియం విషవాత్మకమైనట్లు భ్రమపెట్టాయి. మొదటి కవిత, నాటకం ఇంగ్లీషులోనే రాసిన గురజాడకు తెలుగు సెంటిమెంటే కాదు,